www.vishalabharati.com
epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్
07 అక్టోబర్ 2023
సంపుటి:1 సంచిక:270

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



## కేసీఆర్ గెలవలేరు

- ఎన్ని కుయుక్తులు పన్నినా బీజేపీదే గెలుపు
- తెలంగాణకు కాంగ్రెస్ చేసిందేంటి?
- బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా

..మిగతా 2 లో

# ప్రచారమా.. తిట్ల పురాణమా!



- బీజేపీ, కాంగ్రెస్ పెద్దలపై నోరుపారేసుకుంటున్న కేటీఆర్
- ప్రజాక్షేత్రంలో గెలిచి నిలిచిన నేతలపై వ్యక్తిగత దూషణలు
- 'సన్నాసులు, వెధవలు, పిగ్మీలు' అంటూ అడ్డగోలు వ్యాఖ్యలు
- కేటీఆర్ బాటలో ఎమ్మెల్యేలు,నేతలు.. బూతు కూతలతో చులకన
- రామారావు వైఖరితో ఎన్నికల్లో 'కారు' బోల్తాపడే అవకాశం?

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో అని తానై నడిపిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ .. తన నోటికి పనిచెబుతున్నారు. అధికారంలో ఉన్న ఎవరైనా.. తాము ఇప్పటివరకు చేసిన పథకాలు, మళ్లీ అధికారంలో వస్తే చేయబోయే పనుల గురించి చెబుతారు. కానీ వీటిని పక్కనబెట్టిన బీఆర్ఎస్‌యువరాజు.. వయసులో తనకైన పెద్దవారు, ప్రజాక్షేత్రంలో దశాబ్ధాలుగా గెలిచి నిలిచిన వారిపై నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. అదుపు తప్పిన భాషతో నోరుపారేసుకుంటున్నారు. ప్రజాసేవలో ఉన్న పార్టీలపై వ్యక్తిగత దూషణలతో, కథలతో రెచ్చిపోతున్నారు. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఈ రీతిన చెలరేగిపోతుంటే.. బీఆర్ఎస్‌పార్టీ నేతలు, ఎమ్మెల్యేలు, మంత్రులు ఏకంగా బూతు పురాణాలే మొదలుపెట్టారు. నోటికి అడ్డూ అదుపులేకుండా ఇష్టారాజ్యంగా మాట్లాడుతూ.. ప్రజల్లో చులకన అవుతున్నారు. కేటీఆర్ రెండు కథలతో ప్రజలను ఏమార్చే ప్రయత్నం చేస్తున్నా.. అది ఆశించిన ఫలితం ఇవ్వడం లేదు. ముసలామె కథతో కాంగ్రెస్ పార్టీని పోల్చుతూ.. చెబుతున్న సాధారణ ప్రజల నమ్మకాలను అవహేళన చేస్తున్నట్లు ఉంది. ఇక తాగుబోతు యువకుడి కథతో న్యాయవ్యవస్థను, తెలంగాణ సమాజాన్ని తప్పుగా చూపించే ప్రయత్నం చేయడంపై తెలంగాణ ప్రజలు మండిపడుతున్నారు. రాబోయే రోజుల్లో సీఎం అవుదామనే ఆలోచన ఉన్న నేత.. ఇలా నోటికొచ్చినట్లు మాట్లాడం సరికాదని, తెలంగాణ రాజకీయ విశ్లేషకులు, మేధావులు హితవు పలుకుతున్నారు. కేటీఆర్‌వ్యక్తిగతంగా నష్టపోవడమే కాకుండా... పార్టీ మొత్తం ప్రమాదంలో పడే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

**మహిళపై ఎమ్మెల్యే తిట్లపురాణం**

ఇటీవల మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు 'గృహలక్ష్మి' అడిగిన పాపానికి మహిళపై అందరిముందే ఆగ్రహంతో ఊగిపోయారు. వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో జరిగిన సంఘటన అందరిని విస్మయానికి గురిచేసింది. అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి వచ్చిన ఆయనను మహిళలు చుట్టుముట్టారు. ఆయన్ను గ్రామానికి చెందిన వనం విజయ.. తనకు గృహలక్ష్మి పథకం కేటాయించాలని అడిగింది. ఇంకేముంది ఆగ్రహంతో ఊగిపోయిన ఎమ్మెల్యే భాస్కరరావు బూతు పురాణం అందుకున్నారు. 'నీకు ఏ పథకం ఇవ్వను. నీ అంతు చూస్తా.. దొంగ ముండా, పనికిరాని దాన' అంటూ తీవ్రస్థాయిలో తిట్టి పోశారు. అక్కడితో ఆగక, అక్కడున్న పోలీసులకు 'దాన్ని నెట్టేయండి' అంటూ హుకుం జారీ చేశాడు. ఎమ్మెల్యే బాధిత మహిళపై చేసిన వ్యాఖ్యలు స్థానిక ప్రజలకు కూడా ఆగ్రహాన్ని తెప్పించాయి. పోలీసులు ఆమెను పక్కకు నెట్టేసే ప్రయత్నం చేశారు. దీనిపై స్థానికంగా తీవ్ర వ్యక్తిరేకత వ్యక్తం అవుతోంది. ఇది మొదటిసారి కాదు ఆయనకు. ఎక్కడికి వెళ్లినా ఇదే తీరునా నోరు పారేసుకోవడం ఆయన పరిపాటిగామారింది. ఇదే రీతిన అధికార పార్టీ నేతలు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. అధికార మదంతో ప్రజల మందు ఊగిపోతున్నారు. ఓట్లేసిన ప్రజలను పట్టుకొని ఇష్టారీతిన తిడుతున్నారు. యువరాజు అడుగు జాడల్లో నడుస్తూ.. కారు వేగాన్ని తగ్గించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికైనా పెద్దసారు వీరందరికి క్లాస్ పీకాలి. విమర్శలు, ఆరోపణల విషయంలో ఆచితూచి వ్యవహరించాలి, ప్రజలను ముందు హుందాగా వ్యవహరించాలి. అంటూ ప్రజలు సూచిస్తున్నారు.

**ఆరోపణలు, బూతు మాటలు..**

ఇటీవల పలు పర్యటనలో మంత్రి కేటీఆర్.. బీజేపీ, కాంగ్రెస్ నాయకులపై తిట్ల దండకం చదివారు. ఉద్యమ సమయంలో రాజీనామా చేయమంటే పారిపోయిన సన్నాసి కిషన్ రెడ్డి అంటూ విరుచుకుపడ్డారు. ఇంకో దిక్కు ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన దొంగ, థర్డ్ రేటు వెధవ రేవంత్ రెడ్డి అంటూ ఆరోపణలతో రెచ్చిపోతున్నారు. బీజేపీ, కాంగ్రెస్ రాజకీయ నేతలందరూ మరగుజ్జు గాళ్లని నోరు పారేసుకున్నాడు. కేసీఆర్ ముందు వీళ్లు రాజకీయ మరుగుజ్జులు, పిగ్మీలు అని నోటికొచ్చినట్లు మాట్లాడి ప్రజల్లో చులకన అవుతున్నారు. తన కంటే వారందరూ రాజకీయాల్లో ప్రజాసేవ చేసినవారన్న సంగతి కేటీఆర్ మర్చిపోవద్దు. కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి ప్రజక్షేత్రంలో విజయం సాధించి నిరూపించుకున్నవాళ్లేనన్న విషయాన్ని కేటీఆర్ గుర్తెరగాలి అంటూ రాజకీయ విశ్లేషకులు చురకలు అంటిస్తున్నారు. వాళ్లపై విమర్శలు చేసే ముందు జాగ్రత్తగా మాట్లాడాలని, భాష అదుపుతప్పి అభాసుపాలు కావొద్దని తెలంగాణ మేధావులు హెచ్చరిస్తున్నారు.



## కాంగ్రెస్ పార్టీలో ఎవరైనా సీఎం కావొచ్చు

**'ఎప్పుడో ఒకప్పుడు నేనూ సీఎం అవుతా'..**

- కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- వేముల వీరేశం గెలిచినట్లే.. మెజారిటీ పెంచాలని సూచన..
- కోమటిరెడ్డి అండతో నకిరేకల్ లో జెండా ఎగరేస్తానన్న వీరేశం
- బీఆర్ఎస్‌కు 25 సీట్లే.. సమాచారం ఉందన్న మధుయాష్కీ

**విశాలభారతి, హైదరాబాద్:** 'కాంగ్రెస్ పార్టీలో ఎవరైనా సీఎం కావొచ్చు.. తాను కూడా ఎప్పుడో ఒకప్పుడు సీఎం అవుతా' అని కాంగ్రెస్‌పార్టీ స్టార్‌క్యాంపెయినర్, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పదవుల మీద తనకు ఆశ లేదని, ఆశ వుంటే ఆనాడు తెలంగాణ కోసం మంత్రి పదవికి రాజీనామా చేసేవాణ్ణి కాదని వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం నల్గొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గంలో ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన వేముల వీరేశం తొలిసారిగా హైదరాబాద్‌నుంచి నియోజకవర్గానికి వస్తున్న సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ తో కలిసి కోమటిరెడ్డి హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'నకిరేకల్ లో కాంగ్రెస్ జెండా ఎగురబోతుంది. వేముల వీరేశం బ్రహ్మాండమైన మెజారిటీ తో గెలువబోతున్నారు. పాత కొత్త తేడా లేకుండా అందరూ కలిసి పనిచేయండి. 60 రోజులు కష్టపడి పనిచేస్తే 5 ఏండ్లు అధికారం మనదే. పేద వాడికి ఉపయోగపడే పథకాలు ఇస్తాం. చెప్పిందే చేస్తాం చేసేదే చెప్తాం. తెలంగాణ సొమ్మంతా సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్ల కే ఎత్తుకపోయిన్రు. లెక్కలు తీద్దాం.. నకిరేకల్ ను ఎంత అభివృద్ధి చేసిండ్రో..చూద్దాం..' అంటూ కోమటిరెడ్డి పేర్కొన్నారు. 116 నియోజకవర్గాలు అభివృద్దే కాంగ్రెస్ లక్ష్యమని, ఉద్యోగాలు ఇయ్యడం చేతకాని కేసీఆర్.. నోటిఫికేషన్లు వేసి లీకేజీలు చేశారని ఆరోపించారు. డబుల్ బెడ్రూమ్ ఇండ్లకు రాని కాంట్రాక్టర్లు ప్రగతి భవన్, సెక్రటేరియట్ కి ఎలా వచ్చారని ప్రశ్నించారు. తెలంగాణ అమరవీరుల త్యాగం చూసి చలించిపోయిన

..మిగతా 2 లో



## ఏపీలోనూ ఐటీ సంస్థలు రావాలి

- కావాలంటే సహకరిస్తా
- మంత్రి కేటీఆర్
- హన్మకొండలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**విశాలభారతి, తెలంగాణ బ్యూరో:** ఏపీలోనూ ఐటీ సంస్థలు రావాల్సిన అవసరం మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. కావాలంటే తాను సహకరిస్తానని చెప్పారు. హన్మకొండలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బెంగళూరులోని ఐటీ కంపెనీల్లో ఎక్కువ శాతం తెలుగు వాళ్లే ఉన్నారని గుర్తు చేశారు. దేశంలో భవిష్యత్ అంతా ద్వితీయశ్రేణి నగరాలదే అని తెలంగాణ మంత్రి కేటీఆర్ తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం స్థానికంగా యువతకు ఉపాధి కల్పించేలా వరంగల్, ఖమ్మం, నల్గొండ వంటి నగరాలు, పట్టణాలకు పరిశ్రమలు తీసుకువస్తోందని చెప్పారు. వరంగల్, హనుమకొండలో విస్తృతంగా పర్యటించిన కేటీఆర్.. ₹900కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. మడికొండ ఐటీ పార్క్‌లో ₹40కోట్లతో ఏర్పాటు చేసిన సాఫ్ట్‌వేర్

..మిగతా 2 లో



## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న కసిరెడ్డి

- ఖర్గే సమక్షంలో చేరిక
- తాను పోటీ చేసే స్థానాన్ని నారాయణ రెడ్డికి ఇచ్చి ఆహ్వానించిన వంశీ చంద్ రెడ్డి
- అభినందించిన రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,విశాలభారతి:** బిఆర్ఎస్ పార్టీ అసంతృప్త నేతలు వరుసగా కాంగ్రెస్ పార్టీలోకి క్యూ కడుతున్నారు. కొన్ని రోజుల క్రితం బిఆర్ఎస్ పార్టీకి నారాయణ రెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. శుక్రవారం ఆయన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తాను పోటీ చేసే ఎమ్మెల్యే స్థానాన్ని నారాయణ రెడ్డికి ఇచ్చి వంశీ చంద్ రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వంశీ చంద్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని అభినందిస్తున్నానని, మిగతా నాయకులు ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బిల్లా రంగాలు ఇద్దరు జనం మీద పడ్డారనీ కేటీఆర్, హరీష్‌రావులను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. కేసీఆర్ కు ముఖం చెల్లక బిల్లా రంగాలను తిప్పుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ఏం చేసిందని బిల్లా రంగాలు మాట్లాడుతున్నారని వాళ్ళు కెసిఆర్ ను అడిగితే చెప్తారని నేడు వాళ్ళు అనుభవిస్తున్న హోదా కాంగ్రెస్ పార్టీ పెట్టిన బిక్షనని అన్నారు. ఎక్కడా లేని విధంగా ఆరోగ్య శ్రీ, రైతు రుణ మాఫీ, ఫీ రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలు అమలు చేసింది కాంగ్రెస్ పార్టీనేనని పేర్కోన్నారు. తెలంగాణలోనే సమాన అభివృద్ధి చేయని మీరు కాంగ్రెస్ ను విమర్శిస్తారా అని ప్రశ్నించారు. సిద్ది పేట, సిరిసిల్ల, గజ్వేల్ లో చేస్తున్న అభివృద్ధి మిగతా నియోజకవర్గాల్లో

..మిగతా 2 లో




**బంజారాహిల్స్ సీఐ ఇంట్లో**

## ఏసీబీ సోదాలు

- ఓ కేసు విషయంలో రూ.3లక్షల నగదు డిమాండ్
- ఏసీబీని ఆశ్రయించిన బాధితుడు
- లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్గా పట్టుబడ్డ సీఐ
- ఆయన ఇంట్లో భారీగా నగదు పట్టివేత
- కొద్దిరోజులుగా సీఐ నరేందర్ పై అవినీతి ఆరోపణలు

..మిగతా 2 లో



## ఎమ్మెల్యే సీతక్కకు చేదు అనుభవం

- సెక్రటేరియట్ లోకి అనుమతి లేదంటూ పోలీసులు అడ్డగింత
- సీఎం ప్రజల మధ్యకు రాడు... వచ్చే వాళ్లను అడ్డుకుంటురా.
- సెక్రటేరియట్ కేవలం బిఆర్ఎస్ వాళ్లకేనా:ఎమ్మెల్యే సీతక్క

..మిగతా 2 లో



## శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల తేదీలు ఖరారు

- అక్టోబర్ 15 నుంచి 23 వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు
- ఈనెల 14న అంకురార్పణతో ప్రారంభం
- బ్రహ్మోత్సవాల కారణంగా పలు సేవలు బంద్
- టీడీ ఈవో కీలక ప్రకటనలు

**విశాలభారతి,తెలంగాణ బ్యూరో:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల తేదీలను టీటీడీ ఖరారు చేసింది. ఈనెల 15 నుంచి 23 వరకు నవరాత్రి బ్రహ్మోత్సాలను నిర్వహించనున్నారు. నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని టీటీడీ ఈవో ధర్మారెడ్డి తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో శుక్రవారం మీడియాతో

..మిగతా 2 లో

# ఏపీలోనూ ఐటీ సంస్థలు రావాలి

మొదటిపేజీ తరువాయి

కంపెనీని ఆయన ప్రారంభించారు. ఈ కంపెనీ ద్వారా 500మందికి ఉపాధి లభించనుంది. అనంతరం జరిగిన సభలో కేటీఆర్ మాట్లాడారు.

**అల్పాహార పథకం.. ఏ ఒక్కటీ రాకపోయినా ఫోన్ చేయండి: కేటీఆర్**

"రాబోయే పదేళ్లలో హైదరాబాద్‌కు వరంగల్‌కు తేడా ఉండదు. ఐటీ రంగంలో భవిష్యత్ అంతా టైర్ 2 నగరాలదే. వరంగల్‌లోనే కాదు ఏపీలోని భీమవరం, నెల్లూరుకూ ఐటీ సంస్థలు రావాలి. అక్కడా ఐటీ సంస్థలు పెట్టాలని ఎన్నారైలను కోరుతున్నాను. కావాలంటే జగనన్నకు చెప్పి నేను మీకు జాగా ఇప్పిస్తాను. బెంగళూరు ఐటీ రంగంలో 40శాతం తెలుగువాళ్లే. అక్కడి నుంచి వచ్చేందుకు



తెలుగు ఐటీ ఉద్యోగులు సిద్ధంగా ఉన్నారు. ఉన్నచోటే మన యువతకు ఉపాధి దక్కాలి. కులం, మతం పేరుతో కొట్టుకుచావడం మానాలి" అని కేటీఆర్ అన్నారు.



# కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న కసిరెడ్డి

మొదటిపేజీ తరువాయి

ఎందుకు చేయడం లేదనీ విమర్శించారు. ఛత్తీస్‌ఘడ్‌లో, హిమాచల్ లో అమలు చేస్తున్న పథకాలు రాష్ట్రంలో ఉన్నాయా అని అన్నారు. ఉచిత కరెంట్ హామీని రాజశేఖర రెడ్డి అమలు చేసి చూపించారనీ తెలియజేశారు. ఓడిపోతే పారిపోదాం అని ఇతర దేశాల పాస్ పోర్ట్ లు కెసిఆర్ కుటుంబం తీసుకుందని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వాటి మీద విచారణ జరుపుతామని అన్నారు.

బీఆరెస్ ప్రాధాన్యత ఎన్నికలు, ఓట్లు సీట్లునీ కాంగ్రెస్ ప్రాధాన్యత ప్రజల సంక్షేమం, ప్రజలకు ఏం చేస్తామో మేం చెప్పాం అని తెలిపారు. రూ. 16వేల కోట్ల మిగులు బడ్జెట్ తో రాష్ట్రం ఇస్తే, లక్షల కోట్ల అప్పులు మిగిల్చారని , పదేళ్లు దోచుకున్నది చాలక ఇప్పుడు కొత్తగా మేనిఫెస్టోలో చెప్పడానికి ఏముంది వాళ్ళు ఏం చెప్పినా ప్రజలు నమ్మరని చెప్పారు.బీజేపీ స్టీరింగ్ అదానీ చేతిలో, బీఆర్ఎస్ స్టీరింగ్ అసదుద్దీన్ చేతిలో ఉందనీ బీజేపీ వీళ్లకు అవినీతి నుంచి రక్షణ కల్పిస్తోంది,బీజేపీ, బీఆర్ఎస్ ఇద్దరూ కలిసే ఉన్నారని ప్రజలకు అర్థం అయిందని అన్నారు.

# బీఆర్ఎస్ కు రేఖానాయక్ రాజీనామా

- మహిళలకు భారత రాష్ట్రసమితిలో గౌరవం లేదని ఆరోపణల
- త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరే చాన్స్

**విశాలభారతి, హైదరాబాద్:** ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. మహిళలకు బీఆర్ఎస్ పార్టీలో గౌరవం లేదని అందుకే పార్టీని వీడుతున్నట్టు ప్రకటించారు. ఖానాపూర్ టికెట్ రాకపోవడంతో రేఖానాయక్ చాలా రోజులుగా అసంతృప్తిగా ఉన్న విషయం తెలిసిందే. దీంతో ఇవాళ ఆమె అధికారికంగా పార్టీకి రాజీనామా సమర్పించారు. ఏ పార్టీ నుంచి బరిలోకి దిగుతానన్న విషయాన్ని త్వరలోనే ప్రకటిస్తానన్నారు. ఆమె భర్త శ్యామ్ నాయక్ ఇటీవల కాంగ్రెస్‌లో చేరారు. ఈ నేపథ్యంలో ఆమె కూడా



కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవల బీఆర్ఎస్ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థుల మొదటి జాబితాలో రేఖా నాయక్ పేరు లేకపోవడంతో ఆమె అసంతృప్తికి గురైన సంగతి తెలిసిందే.



# శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల తేదీలు ఖరారు

మాట్లాడారు. గతనెల 18 నుంచి 26 వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు. అక్టోబర్ 15 నుంచి 23 వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఇందుకోసం 14న అంకురార్పణ జరుగుతుందన్నారు. గరుడ వాహనసేవ రాత్రి 7గంటలకు ప్రారంభం అవుతుందని, భక్తులందరికీ దర్శనం కల్పించేలా రాత్రి 12 గంటల వరకు ఉంటుందని ఈవో పేర్కొన్నారు. ఈ ఉత్సవాల్లో ధ్వజారోహనం, ధ్వజావరోహణం ఉండవని, బ్రహ్మోత్సవాల కారణంగా అక్టోబర్ 15 నుంచి 23 వరకు అష్టాదళ పాద పద్మారాధన, తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, సహస్ర దీపాలంకరణ సేవలు రద్దు చేసినట్టు తెలిపారు. ముందగా ఆర్జిత బ్రహ్మోత్సవం సేవా టికెట్లు బుక్ చేసుకున్న వారికి సూచించిన వాహన సేవలకు మాత్రమే అనుమతిస్తామన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులు తదితర ప్రివిలేజ్డ్ దర్శనాలను రద్దు చేసినట్లు తెలిపారు. అక్టోబర్ 29న తెల్లవారుజామున 1.05 నుంచి 2.22 గంటల మధ్య పాక్షిక చంద్రగ్రహణం పూర్తవుతుంది. ఈ కారణంగా తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద భవనాన్ని అక్టోబర్ 28న సాయంత్రం 6గంటలకు మూసివేసి అక్టోబర్ 29న ఉదయం 9గంలకు తెరుస్తారు. ఈ సమయంలో అన్నప్రసాదాల పంపిణి ఉండదన్నారు.

**నవరాత్రి బ్రహోత్సవాలు**

అక్టోబర్ 15:తిరుచ్చి ఉత్సవం,పెద్ద శేషవాహనం
అక్టోబర్ 16:చిన్నశేషవాహనం,హంసవాహనం
అక్టోబర్ 17:సింహ వాహనం,ముత్యపు పందిరి వాహనం
అక్టోబర్ 18:కల్పవృక్ష వాహనం,సర్వభూపాల వాహన సేవలు
అక్టోబర్ 19:గరుడ వాహనం
అక్టోబర్ 20:పుష్పక విమానం
అక్టోబర్ 22:స్వర్ణ రథం
అక్టోబర్ 23:చక్రస్నానం

# కాంగ్రెస్ పార్టీలో ఎవరైనా సీఎం కావొచ్చు

మొదటిపేజీ తరువాయి

తెలంగాణతల్లి సోనియమ్మ రాష్ట్ర కల సాకారం చేశారన్నారు. సోనియమ్మకు ప్రతి తెలంగాణ గుండె ఓటేసి రుణం తీర్చుకోవాలన్నారు. 2004 లోనే ఒక్కసారి రూ. 1లక్ష రుణం మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు.

**బీఆర్ఎస్‌కు 25 సీట్లు కూడా రావు..**

ఆరు గ్యారెంటీ లతో పాటు మరికొన్ని పథకాలు మ్యానిఫెస్టోలో పెడుతున్నామని కోమటిరెడ్డి స్పష్టం చేశారు. గ్యారంటీ స్కీమ్స్‌దెబ్బకు కేసీఆర్ కు జ్వరం వస్తే.. తొందరగా కోలుకోవాలని మేము కోరుకుంటే. కాంగ్రెస్ నాయకులు చనిపోవాలని కేటీఆర్ కోరుకోవడం దుర్మార్గమన్నారు. మీ మాటలు నమ్మి వరి పంట వేసి ఎండిపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోమటిరెడ్డి డిమాండ్‌చేశారు. కేటీఆర్, హరీశ్‌రావు కాలుకు బలపం కట్టుకొని తిరిగినా.. బీఆర్ఎస్‌కు 25 సీట్లు రావు అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరైనా సీఎం కావచ్చు.. కానీ బీఆర్ఎస్‌లో కేసీఆర్ తర్వాత కేటీఆర్ మాత్రమే సీఎం అవుతారని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విమర్శించారు. మన లక్ష్యం సీఎం పదవి కావద్దు అని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేయాలని క్యాడర్‌కు పిలుపునిచ్చారు. ఒక్కొక్క నియోజకవర్గానికి రూ.100కోట్లు ఖర్చుపెట్టినా.. తెలంగాణలో గెలిచేది కాంగ్రెస్ అభ్యర్థులేనని కోమటిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ కండువా కప్పుకుంటేనే దళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మి , డబుల్ బెడ్ రూమ్ ఇస్తున్నారని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో కేసీఆర్‌కు జ్వరం వచ్చిందని ఎద్దేవా చేశారు.

**కోమటిరెడ్డి అండతో నకిరేకల్‌లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తా..**

కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు పనిచేస్తానని నకిరేకల్‌కాంగ్రెస్‌నేత వేముల వీరేశం అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో అఖండ విజయం సాధిస్తానని,



నియోజక వర్గాన్ని రాష్ట్రానికి రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతానని ధీమా వ్యక్తం చేశారు. సీనియర్ కార్యకర్తలతో కలిసి పని చేస్తానని వేముల స్పష్టం చేశారు.

**బీఆర్ఎస్‌కు 25 సీట్లు వస్తాయని సమాచారం..**

మధుయాష్కీగౌడ్‌మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోకి వేముల వీరేశంను మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నానని మధుయాష్కీగౌడ్‌తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్90సీట్లకు పైగా గెలిచే అవకాశం ఉందని, బీఆర్ఎస్ 25 సీఎట్లకే పరిమితమవుతుందన్న సమాచారం తనకు ఉందని తెలిపారు. తెలంగాణ వచ్చిన తర్వాత అమరవీరులను, తెలంగాణ ప్రజల త్యాగాలను కేసీఆర్ మరిచిపోయారన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ సంపాద దోపిడీకి గురవుతుందని మధుయాష్కీ ఆరోపించారు.

**వెలిమినేడు అంజన్న ఆలయంలో పూజలు**

మార్గ మధ్యలోని వెలిమినేడు ఆంజనేయస్వామి ఆలయంలో వేముల వీరేశం పూజలు చేశారు. అనంతరం చిట్యాల పట్టణంలో కార్యకర్తలు వీరేశంకు ఘన స్వాగతం పలికారు. భారీ గజమాలతో సత్కరించారు. భారీ కాన్వాయ్ తో రావడంతో నేషనల్‌హైవేపై ట్రాఫిక్ జామ్ అయ్యింది. అనంతరం వట్టిమర్తి స్టేజీ వద్ద నర్రా రాఘవరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేముల వీరేశం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గా గెలిచినట్లే నని, కేవలం మెజారిటీ చూసుకోవాలన్నారు.

# బంజారాహిల్స్ సీఐ ఇంట్లో ఏసీబీ సోదాలు

- ఓ కేసు విషయంలో రూ.3లక్షల నగదు డిమాండ్
- ఏసీబీని ఆశ్రయించిన బాధితుడు
- లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్గా పట్టుబడ్డ సీఐ
- ఆయన ఇంట్లో భారీగా నగదు పట్టివేత
- కొద్దిరోజులుగా సీఐ నరేందర్ పై అవినీతి ఆరోపణలు

**హైదరాబాద్,విశాలభారతి:** హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ సీఐ నరేందర్ లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. ఓ కేసు విషయంలో బాధితుడి నుంచి రూ.3 లక్షల నగదు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్గా పట్టుబడ్డారు. కొంత కాలంగా ఆయన అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో శుక్రవారం ఏసీబీకి చెందిన రెండు బృందాలు పోలీస్ స్టేషన్తో పాటు ఆయన ఇంట్లో ఒకేసారి సోదాలు నిర్వహించగా పెద్ద మొత్తంలో నగదు పట్టుబడింది.

**సీఐపై అవినీతి ఆరోపణలు...**

కొద్దిరోజులుగా సీఐ నరేందర్ అవినీతి ఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసేందుకు వచ్చిన బాధితులకు వ్యతిరేకంగా సీఐ వ్యవహరిస్తున్నారని ప్రచారం కూడా జరిగింది. ఈ క్రమంలో ఏసీబీ అధికారులు సీఐ నరేందర్పై గట్టి నిఘా పెట్టారు. ఆయన ఇంట్లో సోదాలు చేయడంతో పాటు ఆస్తులకు సంబంధించి డాక్యుమెంట్లను పరిశీలించారు. ఆయన డీల్ చేసిన కేసులకు సంబంధించిన వివరాలను సేకరించారు.

**పబ్స్, స్పాల్లో అక్రమంగా వసూళ్లు..!**

సీఐ నరేందర్ పనిచేస్తున్న బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పబ్స్, స్పాల్లో అక్రమంగా వసూళ్లు చేసినట్లు విమర్శలు వెల్లువెత్తాయి. అంతేకాదు ఇటీవల ఓ వైన్స్ యజమానితో కలిసి సెటిల్ మెంట్ చేసినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఇందుకు సంబంధించిన ఆడియో, వీడియోలను అధికారులు సేకరించారు. సీఐ నరేందర్తో పాటు కానిస్టేబుల్, హోంగార్డులను కూడా ఏసీబీ అధికారులు విచారించారు. సీఐ ఇంట్లో పెద్ద ఎత్తున నగదు పట్టుబడింది. దీంతో పోలీసులు నరేందర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఎమ్మెల్యే సీతక్కకు చేదు అనుభవం

**హైదరాబాద్,విశాలభారతి:**

ములుగు ఎమ్మెల్యే సీతక్కకు చేదు అనుభవం ఎదురైంది. శుక్రవారం వివిధ శాఖలకు సంబంధించిన పనులపై సెక్రటేరియట్ కు వెళ్ళిన ఆమెను లోనికి అనుమతి లేదంటూ పోలిసులు అడ్డుకున్నారు.

ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నియంతృత్వంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం ప్రజల మధ్యకు రాడు... వచ్చే వాళ్లను అడ్డుకుంటురా అని ప్రశ్నించారు. సెక్రటేరియట "నిర్మాణంను గొప్పగా చూపిస్తున్న ప్రభుత్వం..ప్రతిపక్ష ఎమ్మెల్యేలను ఎందుకు అనుమతించడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. సెక్రటేరియట్ కేవలం బిఆర్ఎస్ వాళ్ల కేనా ప్రతిపక్షాలు, ప్రశ్నించే గొంతుకలు రావొద్దని బోర్డ్ పెట్టండనీ అవేదన వ్యక్తం చేశారు.

# కేసీఆర్ గెలవలేరు

- ఎన్ని కుయుక్తులు పన్నినా బీజేపీదే గెలుపు
- తెలంగాణకు కాంగ్రెస్ చేసిందేంటి?
- బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా

**విశాలభారతి,తెలంగాణ బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ గెలవడం అసాధ్యమని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కుటుంబపాలన అంతం కాబోతున్నదని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పేర్కొన్నారు. రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ చేసిందేమిటని ప్రశ్నించారు. బీజేపీ ఇచ్చిన హామీలతోపాటూ ఇవ్వని హామీలు కూడా నెరవేర్చిందని చెప్పుకొచ్చారు. శుక్రవారం మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్లో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన జేపీ నడ్డా మాట్లాడుతూ తెలంగాణాకు కేంద్రం చేసిందేమీ లేదని బీఆర్ఎస్ అబద్ధపు ప్రచారం చేస్తుందన్నారు. ఎన్ని కుయుక్తులు పన్నిన కేసీఆర్ను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. గడిచిన తొమ్మిదేళ్లలో తెలంగాణాకు కేంద్ర ప్రభుత్వం 9లక్షల కోట్లు కేంద్రం కేటాయించిందన్నారు. ఇటీవల గిరిజన విశ్వవిద్యాలయం, పసుపు బోర్డును కూడా మోడీ ప్రకటించారన్నారు. ఈ సందర్భంగా 'బీఆర్ఎస్ కుటుంబ పార్టీ. కేసీఆర్ నేను ఒక సందేశం ఇస్తున్నా.. వచ్చే ఎన్నికల్లో అన్నీ ముగిసిపోతాయి' అని నడ్డా అన్నారు. బీజేపీ నేతలంతా గ్రామాలకు వెళ్లాలని, ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెట్టాలని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదేశించారు. పదో తరగతి క్వశ్చన్ పేపర్, టీఎస్ పీఎస్సీ లీకేజీలకు పాల్పడిన ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిన అవసరం ఉందని నాయకులు, కార్యకర్తలకు సూచనలు చేశారు. టీఎస్ పీఎస్సీ పేపర్ లీకేజీ వల్ల 30 లక్షల మంది యువత జీవితాలు ఆగమయ్యాయని నడ్డా ఆవేదన వ్యక్తంచేశారు. రజాకార్లతో చేతులు కలపడానికి కేసీఆర్ సిగ్గుండాలి అని నడ్డా ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీలనే కాకుండా.. ఇవ్వని హామీలను సైతం అమలు చేస్తున్న పార్టీ బీజేపీ అని స్పష్టం చేసారు.

మోదీ నేతృత్వంలో అగ్రస్థానంలో నిలిచిన దేశం ప్రధాని మోడీ నేతృత్వంలోనే దేశం అగ్రగామిగా నిలిచిందని నడ్డా తెలిపారు. ఐఎంఎఫ్ నివేదిక ప్రకారం భారత్‌లో 13 కోట్ల మంది పేదరికాన్ని జయించారని పేర్కొన్నారు. ఎన్నో ఏండ్లు పాలించిన కాంగ్రెస్ తెలంగాణను ఎందుకు అబివృద్ధి చేయలేదని నడ్డా ప్రశ్నించారు. పీఎం



అవాస్ యోజన కింద దేశ వ్యాప్తంగా 4 కోట్ల ఇళ్లను కేంద్రం నిర్మించిందని, మరి తెలంగాణలో కేసీఆర్ డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించారా? అని నిలదీశారు. ఉజ్వల పథకం కింద సిలిండర్‌కి రూ.300 సబ్సిడీ ప్రకటించామని, దీంతో 9.50 కోట్ల మందికి లబ్ధి చేకూరనుందని నడ్డా వెల్లడించారు. దేశ వ్యాప్తంగా 12 కోట్ల మంది రైతుల అకౌంట్‌లో కేంద్రం డబ్బులు జమ చేస్తోందని, ఇందులో 38.50 లక్షల మంది తెలంగాణ రైతులు ఉన్నారని ఆయన తెలిపారు. తెలంగాణకు మోడీ ఇచ్చిన ప్రతి పథకాన్ని ప్రజలకు వివరించాలని ఆయన నాయకులు, కార్యకర్తలను కోరారు.


**నడ్డాతో ప్రత్యేకంగా సమావేశం అయిన కోమటిరెడ్డి, విజయశాంతి**

బీజేపీలో రెబల్ లీడర్లు పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను కలిశారు. ఘట్ కేసర్ లో వీబీఐటీ కాలేజీలో నడ్డాను ఇరువురు నేతలు కలిశారు. కాగా నడ్డా వారితో విడివిడిగా భేటీ అయ్యారు. కొద్ది రోజులుగా పలువురు సీనియర్లు తమకు ప్రియారిటీ దక్కడంలేదని పార్టీ యాక్టివిటీకి అంటీ ముట్టనట్లుగా ఉంటున్నారు. ఇటీవల ప్రధాని మోడీ సభలకు, రాష్ట్ర పదాధికారుల సమావేశానికి సైతం వారు గైర్హాజరయ్యారు. తమ సమస్యలను పార్టీ హైకమాండ్ కు చెప్పుకుని అక్కడే తేల్చుకుంటామని వారు భావించారు. కాగా, వీబీఐటీలో నిర్వహిస్తున్న పార్టీ కౌన్సిల్ మీటింగ్‌కు హాజరైవారు నడ్డాను కలవడం ఆసక్తికరంగా మారింది. దీంతో వారు ఎలాంటి అంశాలపై చర్చించారనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది.



# శ్రద్ధా దాస్ కు ఈడీ నోటీసులు

**విశాలభారతి,తెలంగాణ బ్యూరో:** బాలీవుడ్ స్టార్లకు బెట్టింగ్ యాప్ ఉచ్చు భిగుస్తోంది. రీసెంట్ గా రణ్ వీర్ కపూర్ కు ఈడీ నోటీసులు పంపడంతో ఒక్కసారిగా కలకలం రేగింది. తాజాగా నటి శ్రద్ధా దాస్ కపూర్ కు సైతం ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ నోటీసులు పంపింది. "మహదేవ్ బెట్టింగ్ యాప్" వ్యవహారంలో శ్రద్ధా దాస్ కు నోటీసులు అందాయి. శుక్రవారం విచారణకు రావాలని ఈడీ సమన్లు జారీ చేసింది. అయితే ఆమె ఈరోజే ఎంక్వైరీకి హాజరవుతుందా ? లేదా అన్న దానిపై శ్రద్ధా దాస్ ఇంకా స్పందించలేదు. ఇప్పటికే ఈ కేసులో నటుడు రణ్ బీర్ కపూర్, కమేడియన్ కపిల్ శర్మ, హ్యూమా ఖురేషి, హీనా ఖాన్ కు ఈడీ నోటీసులు సర్వ్ చేసింది. అయితే రణ్ బీర్ కపూర్ ఇవాళే ఈడీ ముందు హాజరు కావాల్సి ఉన్నా... యానిమల్ సినిమా షూట్ లో ఉండటం వల్ల రెండు వారాల గడువు కోరాడు. కపిల్ శర్మ, హ్యూమా ఖురేషి, హీనా ఖాన్ ను వేర్వేరు తేదీల్లో విచారించనున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహదేవ్ ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ ప్రమోటర్లు సౌరభ్ చంద్రకర్, రవి ఉప్పల్లో భారత్ లో 4 వేల మంది ఆపరేటర్లను నియమించుకున్నట్లు ఈడీ అనుమానిస్తోంది. ఒక్కో ఆపరేటర్ దగ్గర కనీసం 200 మంది కస్టమర్లు ఉన్నట్లు గుర్తించింది. ఈ లెక్కన రోజుకు రూ. 200 కోట్ల చొప్పున చేతులు మారుతున్నట్టు ఎన్ ఫోర్స్ మెంట్ అనుమానిస్తోంది. 7030 రేషియోలో ప్రమోటర్లకు లాభాల్లో వాటా ఇస్తామని ఆశ చూపించి ఉచ్చులోకి లాగినట్లు తెలుస్తోంది. యూఏఈ సెంటర్ గా సాగుతున్న ఈ బెట్టింగ్ యాప్ భాగోతాల్ని ఈడీ తవ్వి తీస్తోంది.



# సిరియాపై డ్రోన్ దాడి

**విశాలభారతి,తెలంగాణ బ్యూరో:**

సిరియోలో మిలటరీ అకాడమీపై జరిగిన డ్రోన్ దాడిలో దాదాపు 100 మందికి పైగా మృతి చెందారు. సుమారు 130 మందికి పైగా గాయపడ్డట్టు తెలుస్తోంది. హోమ్స్ ప్రావిన్స్ లో మిలటరీ కాలేజ్ గ్రాడ్యుయేషన్ వేడుకను లక్ష్యంగా చేసుకుని సాయుధ ఉగ్ర సంస్థలు డ్రోన్ ద్వారా బాంబులను పేల్చాయి. మిలటరీ కాలేజీలో శిక్షణ పూర్తి చేసుకున్న గ్రాడ్యుయేట్లు గ్రాడ్యుయేషన్ డేను సెలబ్రేట్ చేసుకునేందుకు సిద్ధమవుతున్న వేళ, ఈ హఠాత్పరిమాణం చోటుచేసుకుంది. వేడుకలు ముగిశాక అధికారులు, మిలటరీ క్యాడెట్స్ బయటకు వెళ్తున్న టైంలో ఈ ఘోరం జరిగింది. ఒక్కసారిగా డ్రోన్లతో బాంబుల వర్షం కురవడంతో అంతా హతాశయులయ్యారు. బాధితుల ఆర్తనాదాలతో మిలటరీ కాలేజ్ క్యాంపస్ ఉద్రిక్తంగా మారింది. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఈ ఘటన నుంచి తేరుకున్న సైనికులు క్షతగాత్రులను సమీప ఆస్పత్రులకు తరలించారు. ఈదాడికి ప్రతి చర్య తప్పదని, ఉగ్రవాద గ్రూపులు ఎక్కడ ఉన్నా రియాక్షన్ తప్పదని సిరియా ఆర్మీ ప్రకటించింది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. సిరియా అంతర్యుద్ధంలో పోరాడుతున్న తిరుగుబాటుదారులు గానీ, జిహాదిస్టులు గానీ ఈ దాడిపై ఎలాంటి ప్రకటన చేయలేదు.



## మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ మున్సిపాలిటీ అభివృద్ధిలో దూసుకుపోతుందనే దానికి నిదర్శనం ఎన్నడూ లేని విధంగా అద్భుతమైన ప్రణాళికతో ఖేడ్ పట్టణానికి రూపురేఖలు మారుస్తూ ముందుకెళ్తున్నామని ఎమ్మెల్యే మహా రెడ్డీ భూపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ఖేడ్ మున్సిపాలిటీలోని 4వ వార్డు,12వ వార్డు,13వ వార్డు,14 వ వార్డులలో అభివృధి పనులు చేయుటకు TUFIDC 10 కోట్ల నిధులతో పనులు చేపట్టుటకు శంకుస్థాపనలు చేసారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రుబిన నజీబ్ ,మునిస్పల్ కమిషనర్, వైస్ చైర్మన్, కౌన్సిలర్స తదితరులు పాల్గొన్నారు.





# పొన్నం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన చౌటపల్లి గ్రామ యువకులు

**కండువా కప్పి ఘనంగా స్వాగతించిన పొన్న ప్రభాకర్**

**హుస్నాబాద్, విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ అభివృద్దె ధ్యేయంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం చౌటపల్లి, జనగాం గ్రామాలకు చెందిన పలువురు యువకులు హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం పెద్ద ఎత్తున పొన్నం ప్రభాకర్ గౌడ్ సమక్షంలో చేరారు. చౌటపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు పులికాషి రమేష్ ఆధ్వర్యంలో దాదాపు 30మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో చేసిన అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పొన్నం ప్రభాకర్ సూచించారు. రాబోయే ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసే విధంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేడం లింగమూర్తి,బంక చందు, జంగాపల్లి ఐలయ్య,కంది తిరుపతిరెడ్డి,సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎగిడి ఐలన్న, పులికాశి రమేష్,బోయిని నరేష్,గట్టు ప్రశాంత్,సంపత్,రమేష్, రామచంద్రం,తీగల బిక్షపతి, రాజయ్య,కుమార్, శ్రీనివాస్, సురేందర్,ఐలయ్య,పోచయ్య, తదితరులు ఉన్నారు.




## అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**ఎంపీపీ సునీత వెంకటేశ్‌గౌడ్**

**చిట్యాల, విశాల భారతి:** చిట్యాల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొలను సునీత వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు, గ్రామాలలో సమస్యలపై చర్చించారు. ముందుగా వివిధ శాఖల పనితీరుపై సమావేశంలో చర్చించారు. వెలిమినేడు ఎంపీటీసీ స్వరూప నరసింహ ఈ సందర్భంగా ఆదాయ వ్యయాలపై చర్చ జరిపి వివరాలు తెలపాలని నిరసన తెలిపారు. కొద్దిరోజుల్లో ఎంపీటీసీలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పూర్తి వివరాల గూర్చి చర్చించుకుందామని ఎంపీపీ హామీ ఇవ్వడంతో సమావేశం కొనసాగింది. అనంతరం ఎంపీపీ కొలను సునీత వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ మండలంలోని ప్రజాప్రతినిధు లు అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ మండల అభివృద్ధికి పాటు పడాలని కోరారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడానికి జరిగే ఈ సమావేశానికి అధికారులు, కొందరు ప్రజా ప్రతినిధులు గైర్హాజరు కావడం తగదన్నారు. పలు శాఖల అధికారులు వారి పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఈ సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుంకర ధనమ్మ యాదగిరి, ఎంపీ ఓ పద్మ, ఎపివో శ్రీలత, వైస్ ఎంపీపీ అలివేలు రాంరెడ్డి, డిప్యూటీ ఎమ్మార్వో రాగ్యా నాయక్, సర్పంచులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి రత్నం పుష్ప నరసింహ, కక్కిరెని బొందయ్య, ఎంపిటిసిలు దేవరపల్లి సత్తిరెడ్డి పెద్ద బోయిన సత్తయ్య యాదవ్ ఉద్ధసాని నేత రమణారెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





**- హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేయించిన మాజీ ఎంపీ పొన్నం**

**హుస్నాబాద్, విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా యువ నాయకుడు ముత్యాల మల్లేష్ యాదవ్ జన్మదిన వేడుకలను సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులు మధ్య కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మల్లేష్ యాదవ్ జన్మదిన వేడుకలకు కరీంనగర్ మాజీ ఎంపీ పొన్న ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ముత్యాల మల్లేష్ యాదవ్ భవిష్యత్తులో మరెంతో ఉన్నత స్థాయికి ఎదగాలని, పేద బడుగు బలహీన వర్గాలకుసేవ చేయాలని తెలిపారు. మల్లేష్ యాదవ్ ను ఆదర్శంగా తీసుకొని యువత దినదినాభివృద్ధి సాధించాలని చెప్పారు. కార్యకర్తలు అభిమానులు నాయకులు సన్నిహితులు శాలువాలు, గజ మాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేడం లింగమూర్తి, అధ్యక్షులు బంక చందు,కంది తిరుపతిరెడ్డి, ఐలయ్య, చిత్తారి రవీందర్, చిత్తారి పద్మ, చాంద్ పాషా,పులికాశి రమేష్,మల్లయ్య, కాశవేని రవీందర్,బోయిని నరేష్,గట్టు ప్రశాంత్, షాబోద్దీన్, బొమ్మగాని వెంకటేశం గౌడ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జగన్నాథపూర్ గ్రామంలో ఎమ్మెల్యే



**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ మండలం జగన్నాథ్పూర్ గ్రామంలో శాసన సభ్యులు మహా రెడ్డీ భూపాల్ రెడ్డి SDF 20 లక్షల నిధులతో నిర్మాణం చేసిన సీసీ రోడ్డును ప్రారంబించారు. తదనంతరం గ్రామానికి చెందిన బెగారి సతీష్ కుమార్ తండ్రి మన్మథ, బిరధర్ శ్రీలత భర్త విశ్వనాథ ఇటీవల వెలువడిన పోలీసు కానిస్టేబుల్ పోస్టులకు ఎంపిక కావడంతో శాసన సభ్యులు మహా రెడ్డీ భూపాల్ రెడ్డి వారికి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బతుకమ్మ పండుగ కనుకగా చీరలను ఆడపడుచలకు అందజేశారు. అలాగే గ్రామంలోని యువత మానసికంగా శరికంగా దృఢంగా తయారు కావడానికి క్రీడలు అవసరం అని యువతకు స్పోర్ట్స్ కిట్స్ అందజేశారు. ఎమ్మెల్యే మహా రెడ్డీ భూపాల్ రెడ్డి వెంట గ్రామ సర్పంచ్ పోచమ్మ. PR DE ప్రసాద్ గారు, ఎంపిడిఓ వేంకటేశ్వర రెడ్డీ,PR AE రాకేష్ , గ్రామస్థులు పాల్గొన్నారు..



## కానిస్టేబుల్స్‌గా ఎంపికైన పూర్వ విద్యార్థులకు సన్మానం

**చౌటుప్పల్, విశాల భారతి:** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో అరవిందో జూనియర్ కాలేజ్ మరియు నలంద డిగ్రీ కాలేజ్ పూర్వ విద్యార్థులైన చింతకింది శ్రీకాంత్, చింతకాయల శివప్రసాదులు వీరిద్దరూ పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో సెలెక్ట్ అయిన సందర్భంగా ఆయా కళాశాలలో యాజమాన్యం ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా కళాశాలల చైర్మన్ బత్తుల శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎన్నుకొని దానికోసం అహర్నిశలు కృషి చేయాలని అన్నారు అలాంటి విద్యార్థులకు మాత్రమే అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని అలాంటి కష్టపడే విద్యార్థులు శ్రీకాంత్ మరియు శివప్రసాద్ లో మన ముందు విజేతలుగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వల్లమల్ల రాజశేఖర్ ప్రధానోపాధ్యాయులు పోలు విష్ణు కుమార్ అరవింద జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యాయులు చిలుపేరు దుర్గయ్య డైరెక్టర్ వాల్గొండ శ్రీనివాస్ కట్టెల లింగస్వామి అధ్యాపకులు అంజయ్య రాములు నాగలక్ష్మి లింగయ్య సీనప్ప మహేష్ కళ్యాణి మధు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి.**

**సైదాపూర్, విశాల భారతి:** నిరుద్యోగ యువతీ, యువకులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సారబు డ్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని రాములపల్లి గ్రామంలో పిఎం ఎఫ్ఎంఈ పథకం కింద మంజూరైన పిండి గిర్నిని ఆయన ప్రారంభించారు. దారిద్రరేఖకు దిగువనం ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఐకేపీ ద్వారా పిఎంఎఫ్ఎంఈ పథకం నుండి మూడు లక్షల రూపాయల ను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. ఇందులో 35 శాతం సబ్సిడీ ఉంటుందని నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ విజయ నారాయణరెడ్డి, ఏపీఎం కుమారస్వామి, లస్మన్నపల్లి సర్పంచ్ కాయిత రాములు, సీసీలు దేవేందర్, శ్రీనివాస్ రెడ్డి సి.ఓ కిషోర్, యూనిట్ లబ్ధిదారుడు పోతరాజు సంపత్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## సీఎం అల్పాహార పథకం ప్రారంభం

**పాలకుర్తి, విశాల భారతి:** తెలంగాణ ప్రభుత్వ ప్రవేశపెట్టిన సీఎం అల్పాహార పథకం కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాలు మేరకు శుక్రవారం పాలకుర్తి మండలం లోని వావిలాల గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో పిల్లలకు నిర్వహించిన చీఫ్ మినిస్టర్స్ బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. పాలకుర్తి ఎంపీపీ నల్లా నాగిరెడ్డి ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ గంట పద్మ భాస్కర్ జిల్లా కో ఆప్షన్ మెంబర్ ఎండి మధార్ ఎంపీడీవో అశోక్ కుమార్ ఎంపీటీసీ మౌనిక అశోక్ ప్రధానోపాధ్యాయులు నర్సయ్య వార్డ్ మెంబర్స్ మండల పార్టీ నాయకులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పాదుకా దర్శన కార్యక్రమము

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ పట్టణంలోని సాయి బాబా ఫంక్షన్ హాల్ యందు అక్టోబర్ 9 వ తేదీ ఉదయం 10గంటలకు శ్రీ సంప్రదాయ జిల్లా సేవ సమితి సంగారెడ్డి వారి ఆధ్వర్యంలో నిర్వహించబోయే అనంత శ్రీ విభుషిత జగద్గురు రామనాధ చర్యా శ్రీ స్వామి నరేంద్ర చార్యజి మహారాజ్ పాదుక దర్శన కార్యక్రమానికి శాసన సభ్యులు మహా రెడ్డీ భూపాల్ రెడ్డిని పాదుకా దర్శన కార్యక్రమానికి హాజరు కావాలని అట్టి పోస్టర్ ను అవిక్షరింప చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రవీందర్ నాయక్,ఎంపీపీ రమేష్ చౌహాన్, రుద్రార్ సర్పంచ్ ప్రభాకర్, మండల పార్టీ అధ్యక్షుడు పరమేశ్వర్, నర్సింలు, అంజగౌడ్ తదితరులు పాల్గొన్నారు..



## పాలకుర్తిలో బతుకమ్మ చీరల పంపిణీ

**పాలకుర్తి, విశాల భారతి:** రాష్ట్ర ప్రభుత్వం ఆడపడుచులకు సారే కానుక గా బతుకమ్మ పండుగ సందర్భంగా అందజేస్తున్న బతుకమ్మ చీరలను గురువారం ప్రజాప్రతినిధులు అధికారుల సమక్షంలో మహిళలకు అందజేస్తున్న పాలకుర్తి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వీరమనేని యాకతారావు డీలర్ కమ్మగాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి హరీష్ రావు రాక సందర్భంగా బిజెపి నాయకుల అరెస్టు

**ధర్పల్లి, విశాల భారతి:** ధర్పల్లి మండల కేంద్రానికి మంత్రి హరీష్ రావు రాక సందర్భంగా బిజెపి నాయకులను, కార్యకర్తలను ముందస్తుగా ఇళ్ళలకు వచ్చి పోలీసుల చేత హౌస్ అరెస్ట్ చేయించడం సరైన పద్ధతి కాదని బిజెపి శ్రేణులు మండిపడ్డారు. పోలీసులు ఇళ్లల్లోకి వచ్చి అరెస్టు చేయడం సిగ్గుచేటని.. కేసీఆర్ ప్రభుత్వం పోలీసులను వారి గుప్పెట్లకు తీసుకొని బిజెపి నాయకులను అణిచివేయడం చేత ప్రశ్నించే గొంతులను తొక్కడం సిగ్గుచేటు అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ ని చిత్తుచిత్తుగా ఓడించి భారతీయ జనతా పార్టీ జెండాను ఎగరవేయడం ఖాయమని తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో మండల అధ్యక్షుడు లోలం గంగారెడ్డి, జీర్రా మహిపాల్ యాదవ్, కర్క గంగారెడ్డి, శ్రీకాంత్, రాజమల్లు ఉన్నారు.



## నూతనకల్‌లో బతుకమ్మ చీరల పంపిణీ

**నూతనకల్, విశాల భారతి :** మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. బతుకమ్మ చీరల పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉండాలని ఆడపడుచులందరూ ఆడుతూ పాడుతూ బతుకమ్మ పండుగ జరుపుకోవడం ఒక తెలంగాణ రాష్ట్రంలోనే జరుగుతుందని దీనికి అనుకూలంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం బతుకమ్మ చీరలు పంపిణీ చేయడం హర్షించదగిన విషయం అని అన్నారు.

పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.



## మా ఓటు పొన్నం ప్రభాకర్ కే

**సైదాపూర్, విశాల భారతి:** హుస్నాబాద్ లో బీసీ నినాదం రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. ఎన్నికలు సమీపించే ప్రతిసారి బీసీ నినాదం తెరమీదికి వస్తుంటుంది. మరోవైపు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీసీ నేతలు గొంతు పెంచారు. జనాభాలో సగానికి ఎక్కువగా ఉన్న బీసీలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్ ఎప్పటి నుంచో వినిపిస్తున్నా నేతలు రిజర్వేషన్ల సంగతి అటుంచితే సీట్ల కేటాయింపులో ఆయా పార్టీలు 50 శాతం సీట్లు బీసీలకు ఇవ్వాలని కోరుతున్నారు. హుస్నాబాద్ లో కాంగ్రెస్ నుండి పొన్నం ప్రభాకర్ కు టికెట్ వచ్చినట్లయితే గౌడ్స్, పద్మశాలి, ముదిరాజ్, యాదవ్, కుమ్మరి, కుమ్మరి వడ్రంగి కులాలు మూకుమ్మడిగా పని చేస్తావని హుస్నాబాద్ లో బీసీ బిడ్డ కొండ ప్రభాకర్ ని గెలిపించుకుంటామని బీసీ కుటుంబ సభ్యులు అంటున్నారు. ఈ కార్యక్రమంలో గుర్రం రామస్వామి గౌడ్, అనుగోని సదానందం గౌడ్, వీరగోని శంకర్ గౌడ్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## బతుకమ్మ పండుగను సంతోషంగా జరుపుకోవాలి

**బతుకమ్మ చీరల పంపిణీలో ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి**

**చిగురుమామిడి,విశాల భారతి:** బతుకమ్మ పండుగను మహిళలు ఎంతో సంతోషంగా జరుపుకోవాలని ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యి బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్బంగా ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఎంతో ఉత్సాహవంతంగా జరుపుకునే బతుకమ్మ పండుగకు ఆడ బిడ్డలందరు కొత్త చీరలు ధరించాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ చీరల పంపిణీ పథకాన్ని ప్రారంభించిందన్నారు.2017నుంచి 2022వరకు 5.81కోట్ల చీరలను తెలంగాణ ఆడబిడ్డలకు అందించారన్నారు.ఈ ఏడాది రూ.354 కోట్ల వ్యయంతో చేనేత సంఘాల ఆధ్వర్యంలో 1.02కోట్ల చీరలను ప్రభుత్వం సిద్ధం చేసిందని పేర్కొన్నారు.దాదాపు 250డిజైన్లలో ఆకర్షణీయంగా చీరలను ప్రభుత్వం తయారు చేయించిందన్నారు.నేత కార్మికులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో సిరిసిల్ల, పోచంపల్లి, గద్వాల తదితర ప్రాంతాల్లోని నేతన్నలతో వీటిని తయారు చేయిస్తున్నారు అని అన్నారు. విశ్వవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి బతుకమ్మ పండుగ వేడుకలు ప్రతీకగా నిలిచాయని అన్నారు.ఈ పంపిణీ కార్యక్రమంలో తహసీల్దార్ నరేందర్,ఎంపిడివో నర్సయ్య,స్థానిక సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్,వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి,రైతు బంధు సమితి మండల అధ్యక్షులు పెనుకుల తిరుపతి, రైతు బంధు సమితి జిల్లా సభ్యులు సాంబారి కొమురయ్య,సర్పంచ్లు బోయిని శ్రీనివాస్,ముప్పిడి వెంకటనర్సింహా రెడ్డి, సన్నీళ్ల వెంకటేశం అధికారులు మహిళలు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

- సూర్యాపేట ఎస్పీ రాజేంద్రప్రసాద్
- అక్రమ రవాణా జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి
- ఎన్నికల నిర్వహణపై ఎస్పీ రివ్యూ మీటింగ్



**సూర్యాపేట, విశాలభారతి:** ఎన్నికల నిర్వహణకు పోలీసులు సిద్ధంగా ఉండాలని సూర్యాపేట జిల్లా యస్.పి రాజేంద్రప్రసాద్ ఐపిఎస్ తెలిపారు. సూర్యాపేట సబ్ డివిజన్ పోలీసు అధికారులతో నిర్వహించిన ఎన్నికల నిర్వహణ సమావేశం లో జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో పోలీసు చేపట్టవలసిన వ్యూహాలు, ముందస్తు ప్రణాళిక చర్యలపై జిల్లా పోలీస్ కార్యాలయం లో సబ్ డివిజన్ పోలీసు సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఎన్నికల నియమాలని అమలు చేస్తూ ప్రజలు స్వేచ్ఛావిత వాతావరణం లో ఓటు హక్కును వినియోగించు కోవడం కోసం పటిష్టమైన పోలీసు భద్రతను కల్పించడం పోలీస్ ముఖ్య విధి అని తెలిపారు. సిబ్బంది గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళిక ప్రకారం పని చేయాలని అక్రమ రవాణాను నిరోధించటం కోసం పటిష్టంగా ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల పరిస్థితులు పోలీసు అదుపులో ఉంటాయని తెలిపారు. నకిలీ మద్యం, నార్కోటిక్ పదార్థాలు, గుడుంబా, రశీదు లు లేనటువంటి విలువైన ఆభరణాలు, అక్రమ డబ్బు ఎట్టి పరిస్థితుల్లో సరఫరా జరగడానికి రవాణా జరగడానికి వీలు లేదని తెలిపారు. ఎన్నికల నియమా వారి అమలుకు అన్ని ప్రభుత్వ శాఖలతో సమన్వయంగా పనిచేయాలని కోరారు. స్థానికంగా పరిస్థితులను అదుపులో ఉంచుకోవాలని సమాచార వనరులను బలోపేతం చేసుకోవాలని సూచించారు. ప్రజా వ్యవస్థకు సమాజానికి భంగం కలిగించేటటువంటి వ్యవస్థీకృతమైన కార్యకలాపాలను పకడ్బందీగా నిరోధించాలని, అలాంటి చర్యలు జరగకుండా చూడాలని కోరారు. సరిహద్దు ప్రాంతాల నుండి జిల్లాలోకి ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా ఎప్పటికప్పుడు నిగా బలోపేతం చేస్తూ పనిచేయాలని కోరారు. సమావేశంలో సూర్యాపేట డిఎస్పి నాగభూషణం, డిసిఆర్బి డిఎస్పి రవి, యాంటీ నార్కోటిక్ విభాగం డిఎస్పీ స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాజేష్, ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్ మహేష్, సీఐ రాజశేఖర్, అశోక్, మురారి, ఎస్ ఐ లు పాల్గొన్నారు.



## విద్యార్థులకు వరం సీఎం అల్పాహారం

**ఎంపీపీ, జడ్పీటీసీలు అంజయ్య,శ్రీనివాస్**

**తొర్రూరు, విశాల భారతి :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా సీఎం కేసీఆర్ అల్పాహార పథకానికి శ్రీకారం చుట్టారని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య,జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ లు అన్నారు. తొర్రూరు మండలంలోని మాటేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అల్పాహార పథకాన్ని ఎంపీపీ, జెడ్పీటీసీలు ప్రారంభించారు.పాఠశాల హెచ్ఎం కొండేటి ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశం లో ఎంపీపీ,జెడ్పీటీసీలు మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంతో చిన్నారుల ఆకలి తీరుస్తుండగా, ఇక నుంచి ఉదయం వేళలో అల్పాహారం అందించేందుకు నిర్ణయం తీసుకుందని తెలిపారు.పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ఈ పథకానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు.వారం రోజుల పాటు రోజుకోక అల్పాహారం విద్యార్థులకు అందుతుందని తెలిపారు. విద్యార్థులకు చక్కటి బోధనతో పాటు పోషకాహారం అందించే దిశగా తెలంగాణ ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందన్నారు.తద్వారా నిరుపేద కుంటుంబాలకు చెందిన విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతో పాటు వారికి చదువు పట్ల ఏకాగ్రతను పెంచడంలో ఈ పథకం ఎంతగానో దోహదపడనుందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఇట్టె శ్యామ్ సుందర్ రెడ్డి, సర్పంచ్ వల్లపు శోభ యాకయ్య, సిడిపిఓ హైమావతి సూపర్వైజర్ జలగం సునీత, ఉప సర్పంచ్ పినాకపాణి, పిఎసిఎస్ డైరెక్టర్ జనార్ధన్ రాజు, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు లేగల వెంకట్ రెడ్డి, గ్రామ కార్యదర్శి నాగేష్,వార్డు సభ్యులు మహంకాళి అశోక్, ఉప్పలయ్య,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## సోమారపు కుంట తండా కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక

**తొర్రూరు, విశాల భారతి:** తొర్రూర్ మండలంలోని సోమారపు కుంట తండా కాంగ్రెస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షులుగా బానోతు సాగర్, ప్రధాన కార్యదర్శిగా బానోతు కృష్ణ, కార్యదర్శిగా బానోతు వెంకన్న, ఉపాధ్యక్షులుగా బానోతు అనిల్, బానోతు దేవేందర్,కోశాధికారిగా ధరావత్ గణేష్ లు ఎన్నికయ్యారు.యూత్ కమిటీ అధ్యక్షులుగా బానోతు అనిల్,ప్రధాన కార్యదర్శిగా బానోతు కృష్ణ, కార్యదర్శిగా బానోతు తిరుపతి, ఉపాధ్యక్షులుగా బానోతు సునీల్, కోశాధికారిగా ధరావత్ యాకూబ్ లు ఎన్నికయ్యారు. మహిళా విభాగం అధ్యక్షురాలిగా బానోతు శారద, ప్రధాన కార్యదర్శిగా బానోతు కాంతమ్మ, కార్యదర్శిగా బానోత్ కోమాలి, ఉపాధ్యక్షురాలుగా బానోతు కాంతమ్మ, కోశాధికారిగా బానోతు దసిలిలు ఎన్నికయ్యారు.కిసాన్ సెల్ అధ్యక్షునిగా జాటోత్ రమేష్, ఉపాధ్యక్షులుగా భానోతు వీరన్నలు ఎంపికయ్యారు. ఈ ఎన్నిక కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జాటోతు రవి నాయక్ ఆధ్వర్యంలో చేపట్టారు.రవి మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం నియంత పాలన సాగిస్తు మాయ మాటలతో కాలం వెళ్లదీస్తున్నారని తెలిపారు. దళితులకు మూడెకరాల భూమి,దళితబంధు, రుణమాఫీ,ఉచిత కరెంటు ఇస్తామని హామీ ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు రాష్ట్రంలో ఎక్కడా అమలు చేయకుం డా మాటలకే పరిమితమైందని ఎద్దేవా చే శారు. రేవంత్‌రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ రాజ్యం తెచ్చేం దుకు పాదయాత్ర చేపట్టారు.రాష్ట్ర ప్రజలు పెద్ద ఎ త్తున ఆహ్వానిస్తున్నారు.వచ్చే ఎన్నికలలో రా ష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమన్నారు.అదేవిధంగా మక్తల్ నియోజకవర్గం లో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఏమీలేదని గత ప్రభుత్వాలు చేసిన అభివృద్ధిని సాకుగా చెప్పుకుంటూ ఓట్లు దండుకోవ డం తప్పా చేసిందేమి లేదని ఆరోపించారు. కొండం ఉపేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మంగ్య నాయక్, ధరావత్ చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీసీ చైర్మన్ పదవి సంచార జాతులకు కేటాయించాలి



**తొర్రూరు, విశాల భారతి:** రాష్ట్రంలో ఎంబీసీ చైర్మన్,డైరెక్టర్ పదవులను అత్యంత వెనుకబడిన కులాలుగా గుర్తింపు పొందిన 36 కులాల వారికే ఇవ్వాలని సంచార జాతుల ఎంబీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మహంకాళి భూపతి కుమార్ కోరారు. తొర్రూరు పట్టణ కేంద్రంలో నిర్వహించిన సంచార జాతుల సంఘం సమావేశంలో భూపతి కుమార్ మాట్లాడారు.ఎంబీసీ కేటగిరికి చెందని వ్యక్తిని చైర్మన్ గా ప్రకటించడం సరికాదన్నారు. గతంలోనూ ఎంబీసీ చైర్మన్ గా ఇతర కులాల వ్యక్తిని నియమించారని, దీంతో ఎంబీసీ కేటగిరికి చెందిన నాయకులు తీవ్ర మనోవేదనకు గురయ్యారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సంచార జాతుల సమస్యలను అర్థం చేసుకొని ఎంబీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం గర్వకారణమని, అదే తరహాలో చైర్మన్ ను సంచార జాతుల నుంచి నియమించాలని కోరారు.ఎంబీసీలు ఇప్పటికే అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. ఎంబీసీల కోసం పనిచేస్తున్న వారికి, అన్ని కులాల సమస్యలను పట్టించుకునే వారికి మాత్రమే ఈ పదవులు ఇవ్వాలని ఆయన కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సంచార జాతులకు అందేలా చూడాలన్నారు. సంచార జాతులకు సామాజిక న్యాయం చేకూర్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నాయన్నారు. వారు నివసిస్తున్న ప్రాంతాలను గుర్తించి మౌలిక సౌకర్యాలు కల్పించడంతోపాటు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు.



## ఆడబిడ్డలకు కానుక బతుకమ్మ చీరలు

**తొర్రూరు, విశాల భారతి:** బతుకమ్మ పండుగ సందర్భంగా సీఎం కేసీఆర్ ఆడబిడ్డలకు కానుకగా సారెలు అందిస్తున్నారని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ లు తెలిపారు. తొర్రూర్ మండలంలోని మాటేడు,వెలికట్ట,బోజ్య తండా తండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో బతుకమ్మ చీరలను మహిళలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణలో గొప్పగా జరుపుకునే పండు గ బతుకమ్మ అని,పేద, మధ్యతరగతి అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ ప్రతి ఆడపడుచుకు బతుకమ్మ సారెలను పంపిణీ చేయడం హర్షణీయమన్నారు. పండుగకు కొత్త చీరలు అందడంతో మహిళలు మురిసిపోతున్నారని తెలిపారు.బతుకమ్మ పండుగను వైభవంగా జరుపుకొనేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం దసరా కానుకగా తెలంగాణ ఆడపడుచులకు రాష్ట్రంలో 1.5కోట్ల చీరలను ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి,సర్పంచ్ లు వల్లపు శోభ యాకయ్య,పోసాని పుష్పలీల,మాలోత్ కాలు నాయక్,వెలికట్ట ఎంపీటీసీ బత్తుల మల్లమ్మ,పిఎసిఎస్ డైరెక్టర్ జనార్దన్ రాజు, ఉపసర్పంచ్ లు దీకొండ యాకన్న, పినాకపాణి,గ్రామ కార్యదర్శులు నాగేష్,ప్రభు, వార్డు సభ్యులు మహంకాళి అశోక్,ఉప్పలయ్య,మాలోత్ యాకన్న,స్థానికులు పోసాని రాములు,బత్తుల యాకయ్య, కొమ్ము రాములు, కొమురయ్య, బందు శీను, వెంకట్ రెడ్డి, మాలోత్ కోటి రామ్,యాకయ్య, వినయ్,శేఖర్, రాజు, పద్మ, రజిత,మంగ్లీ,రమేష్,సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## అశ్వాపురంలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలి

**డిప్యూటీ కలెక్టర్ కి వినతి పత్రం అందజేత**



**అశ్వాపురం, విశాల భారతి :** అశ్వాపురం మండలంలో ఆధార్ నమోదు సెంటర్ గత పది నెలల నుంచి సాంకేతిక అనే లోపంతో చెబుతూ అధికారులు కాలం వెలదీస్తున్నారు. దీని వలన అశ్వాపురం మండలంలోని 24 పంచాయతీలోని ప్రజలు ఆధార్ అప్డేట్ మరియు ఆయుష్మాన్ భారత్ తో లింకు చేసుకొనుటకు మరియు ఇతర త్రా ఏ అంశం మీద ఆధార సెంటరువెళదామంటే అందుబాటులో లేక సుదూర ప్రాంతాలు అయినటువంటి మణుగూరు సారపాక భద్రాచలానికి మహిళలు పిల్లలు వృద్ధులు వెళ్లినా కూడా అక్కడ పెద్ద మొత్తంలో క్యూ లైన్ లో జనాలు ఎక్కువ ఉండటం వలన రెండు మూడు రోజులు తిరగాల్సి వస్తుంది కనుకప్రజలుచాలా ఇబ్బందులు గురవుతున్నారు. కనుక దీనిపై పై అధికారులు మరియు అతి ముఖ్యంగా కలెక్టర్ చొరవ తీసుకొని ఆధార్ సెంటర్ ను పునరుద్ధరించాలని ఎంపీపీ ముత్తినేని సుజాత కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్వో రమాదేవి, ఎంహెచ్పీ రాష్ట్ర యువసేన అధ్యక్షుడు గొల్లపల్లి నరేష్ కుమార్, ఐలపాక వరప్రసాద్, బైగాని శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## కుమ్మరి సంఘం భవనమా.. బీఆర్ఎస్ బిల్డింగా?

**నూతనకల్, విశాల భారతి :** సూర్యాపేటలో మంత్రి ప్రారంబించింది కుమ్మరి సంఘం భవనమా లేక బిఆర్ఎస్ భవనమా అని కుమ్మరి సంఘం జిల్లా నాయకుడు శనగల రామచంద్రయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రములో విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో ఉన్న కుమ్మరి కులస్తులకు ఎవరికి చెప్ప కుండా కొంత మందికే మాత్రమే సమాచారం ఇచ్చి ప్రారంభించడం శోషణీయమన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తల కోసమే నిర్మించినట్లు ఉందన్నారు.మొదటి నుండి కష్టపడి పనిచేసి కుల సంఘాన్ని ఏర్పాటు చేసి అభివృద్ధి చేసిన వారిని మర్చి పోవడం చాలా బాధాకరమని గుర్తు చేశారు. అదేవిధంగా ప్రతి మండల కేంద్రం లో కూడా సంఘ భవనానికి స్థలం కేటాయించాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు. ఏనుగతల సోమయ్య. దరిపెల్లి వీరన్న . కొలిచెల్మ లింగయ్య. కుమ్మరి శాలివాహన. సంఘం మండల మాజీ అధ్యక్షుడు బొడ్డుపెళ్ళి అంజయ్య మండల నాయకులు. బొడ్డు పెళ్ళి. వెంకన్న. బొడ్డుపెల్లి. పర్షరాములు బొద్దుపెల్లి ముత్తయ్య. వెంకన్న.శ్రీను యాదగిరి. సైదులు. కనకయ్య ముత్తయ్య. తదితరులు పాల్గొన్నారు.



## ప్రమోషన్లు ఇచ్చిన తరువాతే బదిలీలు చేపట్టాలి


**పాలకుర్తి, విశాల భారతి:** డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జనగామ ఉపాధ్యక్షుడు ఎండీ షరీఫ్ ఆధ్వర్యంలో ఐదవ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభల వాల్ పోస్టర్ ను శుక్రవారం పాలకుర్తి మండల కేంద్రంలో ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ" ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించకుండా బదిలీలు చేపట్టడం సమంజసం కాదని ధనిక రాష్ట్రంలో అత్యంత తక్కువ ఐఆర్ప్రకటించి ఉద్యోగ ఉపాధ్యాయులందరినీ అవమానపరిచిన రాష్ట్ర ప్రభుత్వ తీరు బాధాకరం అన్నారు ఇప్పటికైనా ప్రకటించిన ఐఆర్ సమీక్షించి 15శాతం కు తగ్గకుండా పునర్ ప్రకటన చేయాలని తెలియజేశారు. డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఐదవ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలు ఈనెల 15 16 17 తేదీలలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లో నిర్వహించుకోబోతున్న సందర్భంగా ఆ మహాసభా కార్యక్రమ గోడపత్రికను కరదీపికను ఆవిష్కరించి ఉపాధ్యాయులకు అందజేశారు అనంతరం డిటిఎఫ్ మండల అధ్యక్షులు చిదురాల శ్రీనివాస్ మాట్లాడుతూ" రాష్ట్ర ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంగా ఈ కుబేర్ లో పెండింగ్ లో పెడుతున్న మెడికల్ బిల్లులు జిపిఎఫ్ పార్ట్ ఫైనల్ బిల్లులు తదితర సప్లమెంటరీ బిల్లులను అన్నింటిని వెంటనే విడుదల చేయాలని పెండింగ్ లో ఉన్న మూడు డి ఏ ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు డి సూర్య ప్రకాష్ మండల కమిటీ బాధ్యులు ఏ శ్రీకాంత్ కమలాకర్ రెడ్డి ఆర్ సురేందర్ అనంత పద్మ కృష్ణవేణి సునీత దేవి తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ సంపద దోచుకుంటున్న 'దండా'

- ఆర్థిక నేరాలకు పాల్పడుతున్న అతడిపై పీడియాక్ట్ పెట్టాలి
- పినపాక నియోజకవర్గ బీఎస్పీ ఇంచార్జ్ అల్లెం కోటి




**మణుగూరు, విశాల భారతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సమితి సింగారం రెవిన్యూ పరిధిలోని సీ టైప్ రోడ్డునకు గల 314లో వద్దే భద్రయ్య కుంట సుమార 5ఎకరాలు కుంట, దండా కబ్జా చేసి క్రయవిక్రయాలకు పాల్పడ్డాడని పినపాక నియోజకవర్గం బీఎస్పీ పార్టీ ఇంచార్జ్ అల్లెం కోటి అన్నారు. కుంట మొత్తం ఆనవాళ్లు లేకుండా కనుమరుగయింది దండాకి ధనబలం పుష్కలంగా ఉండి అధికారులు అధికార పార్టీ నేతలను గుప్పిట్లో పెట్టుకుని ఆడింది ఆటగా పాడింది అని అన్నారు. పాటగా ఐదవ షెడ్యూల్ ఏజెన్సీ చట్టాలకు తూట్లు పొడుస్తూ ప్రభుత్వ భూములను కోట్లాది రూపాయలకు దండుకున్నాడు. దండ అక్రమాలు ఏజెన్సీలో అన్ని ఇన్ని కావని అల్లెం కోటి అన్నారు. అశ్వాపురం మండలంలో సీతమ్మ సాగర్ ప్రాజెక్టు కాలువ కు సంబంధించిన అక్రమ వ్యాపారాలు అనుమతులేని క్రషర్ మిల్లు అనుమతి లేని చిట్టీలు అక్రమ వడ్డీ వ్యాపారాలు పేదవాళ్ళను దోచుకుంటున్న మద్యం సిండికేట్ వ్యాపారం, మైనింగ్ వ్యాపారం నియోజకవర్గంలో గుడి బడి తేడా లేకుండా బెల్ట్ మద్యం షాపులను నిర్వహిస్తూ మూడు పువ్వులు ఆరుకాయలుగా నిర్విరామంగా నిర్వహిస్తూ ఇంతింతై వటుడింతై అన్నట్లుగా దండ అక్రమ సంపాదన రోజురోజుకు పెరిగిపోతుందని దీనిపై కలెక్టర్ చర్యలు చేపట్టి సిబిసిఐడి ఎంక్వయిరీ వేయాలని డిమాండ్ చేశారు.ఈ విషయాలపై అఖిలపక్షం ఆధ్వర్యంలో భవిష్యత్ కార్యాచరణ నిర్వహిస్తామని ఐటీడీఏ పీవో, జిల్లా కలెక్టర్ గిరిజన శాఖ మంత్రి ,ఎస్సీ ఎస్టీ కమిషనర్ కు, లోకాయుక్తకు, హెచ్ఆర్సీకి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు, రాష్ట్ర గవర్నర్, రాష్ట్రపతికి తెలియజేస్తామని తెలిపారు.



## వైభవంగా సోమేశ్వర ఆలయంలో ఆరుద్రోత్సవం

**108 లీటర్ల ఆవు పాలతో ఏకాదశ రుద్రాభిషేకం**

**పాలకుర్తి, విశాల భారతి:** సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శుక్రవారం ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకొని ఆరుద్రోత్సవం కార్యక్రమం మేళతాళాలు అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య మహా వైభవోపేతంగా జరిగింది. సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 7:30 గంటల వరకు ఏకాదశ రుద్రాభిషేకం ఆవు పాలు 108 లీటర్ల తో అభిషేకం గర్భాలయ దీపోత్సవం పుష్పాలంకరణ విశేష నీరాజనములు మంత్రపుష్పము తీర్థప్రసాద వితరణ వైభవంగా నిర్వహించారు.ఈ ఆరుద్రోత్సవం కార్యక్రమం భక్తులు పాల్గొని కనులారా తిలకించి తరించారు. శ్రీరామదాసు భజన మండలి ఆధ్వర్యంలో 15 గ్రామాల నుండి తరలివచ్చిన భజన బృందాలుభజన బృందాలచే నిర్వహించిన భజనలు అలరించాయి.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న అర్చకులు ధర్మకర్తలు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.



# బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు

**సైదాపూర్, విశాల భారతి:** మండల కేంద్రంలోని వెన్కేపల్లి గ్రామంలో శుక్రవారం సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు వెన్కేపల్లి సర్పంచ్ కొండ గణేష్ చేతుల మీదుగా స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద తెలంగాణ ప్రభుత్వం అందించే బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆడపడుచులు ఎంతో ఘనంగా జరుపుకునే పండుగ బతుకమ్మ అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఇచ్చే ప్రత్యేక గౌరవమే బతుకమ్మ చీర అన్నారు. బతుకమ్మ చీరల పంపిణీలో మహిళలకు ఇబ్బందులు కలుగకుండా పంపిణీ చేయాలని కార్యదర్శికి, గ్రామపంచాయతీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి జక్కి తిరుమల వార్డు సభ్యులు గ్రామపంచాయ సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# వడ్డెర హక్కుల సాధనకై ఉద్యమిస్తాం

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ పట్టణ కేంద్రంలో స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న వర్ధంతి సందర్భంగా శుక్రవారం వడ్డెర కులస్తులు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సుర సురేష్ అధ్యక్షతన వడ్డెర కులస్తుల కోసం నూతనంగా వడ్డెర హక్కుల పోరాట సమితి సంఘంను వ్యవస్థాపించారు. వ్యవస్థాపక అధ్యక్షుడు సూర సురేష్ మాట్లాడుతూ వడ్డెర హక్కుల పోరాట సమితి పార్టీలకు అతీతంగా ఏర్పాటు చేశామని అన్నారు. ఈ సంఘం కేవలం హక్కుల కోసం, ఆత్మ గౌరవం కోసం, అభివృద్ధి కోసం మాత్రమే పనిచేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో వడ్డెర కులస్తులు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. వడ్డెర కులస్తులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రం, భాస్కర్, అంజయ్య,రాజు,నరేష్,పులి, కుమార్, రాములు,గణేష్,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.




# వందపడకల ఏరియా ఆసుపత్రి శిలాఫలకాన్ని ప్రారంభించిన హరీష్ రావు

- నాడు కెసిఆర్ ఉద్యమం వల్లే నేడు ఈ వంద పడకల ఆసుపత్రి
- అన్నివర్గాల ప్రజలను ఆదుకోవడం బిఆర్ఎస్ లక్ష్యం

**ధర్పల్లి, విశాల భారతి:** ధర్పల్లి, సిరికొండ, ఇందల్వాయి మండలాల పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందుబాటులోకి తీసుకురావాలని ఎంతో శ్రమించి, కష్టపడి తన శయశక్తుల కృషిచేసిన మాజీ ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన ప్రయత్నాలకు ధర్పల్లి మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ముందు శుక్రవారం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు చేతులమీదుగా ఆసుపత్రి భవన శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారుడు కేసీఆర్ నాడు తెలంగాణ కోసం పోరాటం చేసి ఉండకపోతే నేడు ఇక్కడికి 100 పడకల ఆసుపత్రి గాని రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు కానీ వచ్చేవి కాదని అన్నారు. నేడు మంచి రహదారులు, రోడ్లు నిర్మించుకునే వారిని కాదని ఆయన అన్నారు. తెలంగాణ రాకముందు ఇంటి ఆడపడుచులకు నీటితో ఎంతో సమస్య ఉండేదని నేడు మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్ల సదుపాయం కల్పించి నీటి సమస్య లేకుండా చూస్తున్నాము అన్నారు. నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో అత్యధికంగా బీడీలు చుట్టే ఆడవారు ఉంటారు ఎక్కడలేని విధంగా వారికి బీడీ పెన్షన్ కూడా ఇవ్వడం జరుగుతుందని ఇంత మంచి పెన్షన్ విధానం ఏ రాష్ట్రంలో లేదని అన్నారు. అలాగే ఎస్టి రిజర్వేషన్ 10% కి పెంచుకుంటూ తండాలను గ్రామపంచాయతీలుగా, కొత్త మండలాలను ,జిల్లాలను పెంచి పరిపాలన సౌలభ్యం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎవరికి కంటి సమస్యలు ఉండకూడదని కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామపంచాయతీ నుండి ప్రతి ఒక్కరికి కళ్ళ అద్దాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. మాజీ ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. తాను పెరిగిన గ్రామంలో అభివృద్ధి చూడాలని పేద ప్రజలందరికీ ఖరీదైన వైద్యం ఉచితంగా ఈ వంద పడకల ఏరియా ఆసుపత్రి అందుబాటులకు వస్తే చుట్టుపక్కల గ్రామాలకు నిరుపేద ప్రజలకు, పక్క మండలాలకు ప్రజలకు ఎంతో మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని అన్నారు. ఇన్ని రోజులు ఇలాంటి సదుపాయాలు లేక మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రం వరకు గర్భిణీలు, చిన్నపిల్లలు, అత్యవసర సమయంలో జిల్లా కేంద్రానికి వెళ్లే పరిస్థితి ఉండేదని.. నేటితో ఆ సమస్య తీరింది అన్నారు. అనంతరం ధర్పల్లిలో సెంట్రల్ లైటింగ్ , మినీ ట్యాంక్ బండ్ లో బోటింగ్ సదుపాయం మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో.. ఎంపీ బీబీ పాటేల్,ఎమ్మెల్యే విగాల గణేష్ గుప్తా, జడ్పీ చైర్మన్ దాదన్నగారి విట్టల్ రావు, నుడా చైర్మన్, ఐ సి డి ఎం ఎస్ చైర్మన్ సాంబార్ మోహన్, జిల్లా ఒలంపిక్ సంఘ ఉపాధ్యక్షులు బాజిరెడ్డి జగన్మోహన్, జడ్పిటిసి సుమనారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ విజి గౌడ్, ధర్పల్లి ఎంపీపీ నల్ల సారిక హన్మంత్ రెడ్డి, వైస్ ఎంపీపీ నవీన్ రెడ్డి, సర్పంచ్ బాల్రాజ్, సొసైటీ చైర్మన్ మల్లికార్జున్, రై.స.స. అధ్యక్షులు పిసు రాజు పాల్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, మాజీ అధ్యక్షులు నల్ల హన్మంత్ రెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ సుదర్శనం, సూపర్డెంట్ డాక్టర్ శివ శంకర్, డాక్టర్ రఘువీర్ గౌడ్, డాక్టర్ శశిధర్,ఎంపీటీసీలు, సర్పంచులు, బి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# అరచేతిలో వైకుంఠం చూపుతున్న కాంగ్రెస్, బీజేపీ

- నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**రామన్నపేట, విశాల భారతి:** అధికారం కోసం కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణ ప్రజలకు అనేక అబద్ధాలు చెప్తూ అరచేతిలో వైకుంఠం చూపుతున్నాయని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విమర్శించారు. రామన్నపేట పట్టణంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు రూ.30 లక్షలు, పద్మశాలీలకు రూ.30 లక్షలు, గౌడ సంఘంకు రూ.15 లక్షలు, రెడ్డి కమ్యూనిటీ హాల్ రూ. 20 లక్షలు, వడ్డరి బస్తీలో సీసీ రోడ్డు, పాత బస్టాండ్ లో రూ. 20 లక్షలతో హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ అన్ని కులాలకు బీఆర్ఎస్ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందన్నారు. 'ఎన్నికలు రాగానే అటు బీజేపీ , ఇటు కాంగ్రెస్ కలిసి ఎన్నో బూటకపు మాటలు చెప్తాయి. ప్రజలు నమ్మి మోసపోవద్దు. సాగుకు మూడు గంటల కరెంటు చాలని రేవంత్ రెడ్డి అంటున్నారు. 24 గంటల కరెంటు ఇచ్చే కేసీఆర్ కావాల్నా లేక మూడు గంటలకు కాంగ్రెస్ పార్టీ కావాల్నా అనేది ప్రజలే తెలుసుకోవాలి'. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్కంభం పాటి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు మందడి ఉదయ్ రెడ్డి, కార్యదర్శి పోసబోయిన మల్లేశ్ , సర్పంచ్ లు గుత్తా నరసింహా రెడ్డి, ఎడ్ల మహేందర్ రెడ్డి, పిట్ట కృష్ణారెడ్డి, ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి, వేమవరం సుధీర్‌బాబు, గొరిగె నరసింహ నాయకులు బందెల రాములు, పున్న జగన్ మోహన్ , అంతటి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరుప్పుల మండల అభివృద్ధి పై చర్చకు సిద్ధమా..?

- కాంగ్రెస్ పార్టీ లీడర్లు ధైర్యం ఉంటే రావాలి..
- బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి



**దేవరుప్పుల, విశాల భారతి:** మండలకేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పరచిన మీడియా సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి,మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎవరైనా యాత్రలు,ప్రచారాలు చేసుకోవచ్చని.. కానీ సమావేశాలు నిర్వహించి మంత్రి పై విమర్శలు చేయడం మంచిది కాదని.. మేము ఇంతకు ముందు కూడా ప్రెస్ మీట్ లో పద్ధతి మార్చు కోవాలని చెప్పామని.. అయినా కూడా వినకుండా నీర్మాల గ్రామంలో నిన్న రాత్రి నిర్వహించిన సమావేశంలో హనుమాండ్ల ఝాన్సిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పై,మండల అభివృద్ధి పై విమర్శలు చేసి,మా కార్యకర్తలపై దౌర్జన్యం చేశారని.. ఒక ఆధార్ కార్డు లేని కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకురాలు మా కార్యకర్తలపై దాడి చేయడం దుర్మార్గమని.. పాలకుర్తి నియోజకవర్గాన్ని రూపు రేఖలు మార్చిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించాడని.. కాంగ్రెస్ పార్టీకి సరైన అభ్యర్థి కూడా ఇప్పటి వరకు ఎవరో తెలియదని.. ఇలాంటి వాళ్ళు మా దయన్నతో పోటీనా. ఒక రాజకీయ ఓనమాలు దిద్దన వాళ్ళు కూడా మాతో పోటీనా.? అభివృద్ధి జరగ లేదంటున్నారు కదా ఒక్కసారి నీర్మాల గ్రామంలో ప్రజలను తెలుసుకోండని.. కాంగ్రెస్ పాలనలో దేవరుప్పుల మండలం ఎలా ఉండేదో ఒక్కసారి గుర్తు చేసుకోవాలని.. దేవరుప్పుల మండలంలో ఎనమిది చేక్ డ్యాంలు నిర్మించిన ఘనత మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దని.. మండలాన్ని సస్యశ్యామలంగా చేసిన నాయకుడు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అని.. నిరుపేదలకు రెండు పడకల గదుల ఇండ్లను కట్టించి ఇచ్చిన నాయకుడు దయన్న అని.. పాలకుర్తి నియోజక వర్గ ప్రజల సుఖసంతోషాలకోసం తన మంత్రి పదవిని కూడా త్యాగం చేసిన చరిత్ర ఉన్న నాయకుడని.. ప్రజలను రెచ్చగొట్టే మాటలు మాట్లాడడం పిరికిపందల చర్యని.. కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రజలకు మీరేం చేస్తారో తెలపాలని.. అసభ్యకరమైన మాటలు మాట్లాడం మాను కావాలని.. సాధారణంగా గ్రామాలల్లో రాత్రి పూట కరెంట్ పోవడం సహజమేమని.. మా మంత్రిని విమర్శించినందుకే మా కార్యకర్తపై దాడి చేశారని.. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఒక మహా నాయకుడి పై విమర్శలా. చదువుకున్న వాళ్ళు మాట్లాడే భాష కాదని.. అమ్మా జాన్సమ్మా నీవు ఈ నియోజక వర్గానికి చెందిన బిడ్డవే కదా మరి కరోనా సమయంలో ఎక్కడికి పోయింది నీ మానవత్వం. ఏం చేయకున్నా అది చేసినా,ఇది చేసినా అని చెప్పుకోవడం గొప్పకాదని.. మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చి,వారికి కుట్టు మిషన్లు ఉచితంగా ఒక్క మన నియోజక వర్గంలోనే ఇస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అని.. యువత కు కూడా ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ ని అందజేస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అని.. ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు లంచ్ బాక్స్ కిట్లు ఇస్తున్నారని.. అటు ప్రభుత్వం తరపున, ఇటు తన సొంత ఖర్చులతో అభివృద్ధి చేస్తుంటే మీ కంటికి కనిపించట్లేదా.? మంత్రి ఎలా అభివృద్ధి చేస్తున్నారో తెలుసుకొని మాట్లాడాలని.. రాజకీయం అందరూ చేస్తారని.. కానీ వ్యక్తి గత విమర్శలు చేస్తే దేహశుద్ధి తప్పదని హెచ్చరించారు.



## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**ఆమనగల్లు, విశాలభారతి:** ఆమనగల్లు మండలంలోని కోనాపూర్ గ్రామంలో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శుక్రవారం స్థానిక జెడ్పిటిసి అనురాధ పత్య నాయక్, స్థానిక సర్పంచ్ కడారి మల్లమ్మ యాదయ్య, ఎంపీటీసీ సరిత పంతూనాయక్ శుక్రవారం భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. దాదాపు రూ.4.14లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు వారు తెలిపారు.

# కేసిఆర్ మదిలోంచి పుట్టిన మరో పథకమే సీఎం బ్రేక్ ఫాస్ట్

- నేను చదువుకున్న స్కూల్లోనే ఈ పథకం ప్రారంభించడం సంతోషంగా ఉంది



**బాల్కొండ, విశాల భారతి:** సీఎం కేసిఆర్ మదిలోంచి పుట్టిన మరో మానవీయ కోణ పథకమే సీఎం బ్రేక్ ఫాస్ట్ అని రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో సీఎం బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమాన్ని మంత్రి ప్రశాంత్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. విద్యార్థిని, విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ వడ్డించారు. వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పోషకాహార భోజనం అందుతున్నదా లేదా అని ఆరా తీశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సీఎం కేసిఆర్ జనరంజక పాలనలో భాగంగా ఎన్నో మానవీయ కోణంలో పథకాలు ప్రవేశ పెట్టారని అన్నారు. పుట్టిన బిడ్డకు కేసిఆర్ కిట్, అంగన్ వాడిలో ఎగ్స్, గురుకుల పాఠశాలలో మంచి విద్యా,సన్నబియ్యంతో భోజనం అందిస్తున్నామని అన్నారు. పేదవారు కూడా ప్రపంచంతో పోటీ పడేలా మంచి విద్యను అభ్యసించాలి అని కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ఇంగ్లీష్ మీడియంలో బోధన ఏర్పాటు చేశామన్నారు. మధ్యాహ్న భోజన పథకం లాగే విద్యార్థులకు మంచి పోషకాహారం కోసం సీఎం బ్రేక్ ఫాస్ట్ ఏర్పాటు చేశారని ఇందు కోసం ప్రభుత్వం 500 కోట్లు ఖర్చు చేస్తుందని అన్నారు. పిల్లలు అందరు డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు, సైంటిస్టులు కావాలని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆశీర్వదించారు. తాను కూడా ఇదే స్కూల్లో విద్యను అభ్యసించానని, సీఎం కేసిఆర్ దయతో మంత్రి హోదాలో ఇక్కడే సీఎం బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. వేల్పూర్ స్కూల్లో 640 మంది విద్యార్థులకు, జిల్లా వ్యాప్తంగా 1.46 లక్షల మంది విద్యార్థిని, విద్యార్థులకు సీఎం బ్రేక్ ఫాస్ట్ అందనుందని అన్నారు. రెడ్ క్రాస్ అధ్వర్యంలో విద్యార్థినులకు శానిటరీ నాప్కిన్స్ అందజేశారు. డోంట్ బి షై బెటా అంటూ మంత్రి వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వినోద్,జిల్లా విద్యాధికారి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్కూల్ హెచ్.ఎం, టీచర్లు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# కేసిఆర్ సహకారంతో బాల్కొండ నియోజకవర్గంలో అభివృద్ధి

- ఫైర్ స్టేషన్ ప్రారంభోత్సవంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం బాల్కొండ మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన అగ్నిమాపక కేంద్రాన్ని శుక్రవారం రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హోంశాఖ మంత్రి మహమూద్ అలీ వర్చువల్ గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వేముల మాట్లాడుతూ బాల్కొండ నియోజకవర్గంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు వల్ల ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రమాదాలు సంభవిస్తే వెంటనే స్పందించి నష్టాన్ని నివారించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. ఫైర్ స్టేషన్ వాళ్ళు ఏర్పాటు చేసిన బుక్ లో మంత్రిని సందేశం రాయమంటే.. ఫైర్ స్టేషన్ అవసరం రావొద్దు, ఒకవేళ వస్తే అత్యంత మెరుగైన సేవలు అందించాలని రాసినట్టు తెలిపారు. సీఎం కేసిఆర్ సహకారంతో బాల్కొండ నియోజకవర్గంలో అద్వితీయమైన అభివృద్ధి జరిగిందన్నారు. ఒక్క బాల్కొండ నియోజకవర్గంలోనే 20 సబ్ స్టేషన్లు,1000 కోట్లతో రోడ్లు, బ్రిడ్జిలు, గోదాములు రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా నిర్మించుకున్నమని అన్నారు. సీఎం కేసిఆర్ తనపై చూపించే ప్రేమను బాల్కొండ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఉపయోగిస్తున్నానని, తన స్వార్థానికి వాడుకోవట్లేదని అన్నారు. ప్రజలు ఆలోచన చేయాలని సీఎం కేసిఆర్ ను, తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫైర్ సేఫ్టీ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆడబిడ్డలకు కానుకగా బతుకమ్మ చీరలు

- ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి

**సైదాపూర్, విశాల భారతి:** ఆడబిడ్డలు సంతోషంగా ఉండాలని బతుకమ్మ పండుగ కానుకగా ప్రభుత్వం ఉచితంగా మహిళలకు బతుకమ్మ చీరలను అందజేస్తుందని ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని లస్మన్నపల్లి గ్రామంలో మహిళలకు బతుకమ్మ చీరలను ఆయన పంపిణీ చేశారు. కుల మతాలకతీతంగా 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు సీఎం కేసీఆర్ ఉచితంగా బతుకమ్మ చీరలను అందజేస్తున్నారని తెలిపారు. మహిళలు తెలంగాణ ప్రభుత్వానికి అండగా ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమం కండ్లకు కట్టినట్టు కనబడుతుందని ఎంపీపీ పేర్కొన్నారు. మహిళలు సామాజికంగా ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ కు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు బిల్ల వెంకట్రెడ్డి ,సర్పంచ్ కాయిత రాములు, పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి, వార్డు సభ్యులు తలారి శ్రావణి మురళి, వివో అధ్యక్షురాలు గుర్రాల మౌనిక ,రేషన్ డీలర్ కొట్టే సాయినాథ్ రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.



# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే**

**చిట్యాల,విశాలభారతి:** మహిళా సాధికారతే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలో రూ. 36 లక్షలతో నిర్మించిన శ్రీ శక్తి భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ ముఖ్యంగా కేసీఆర్ ప్రభుత్వం మహిళలకు సముచితమైన ప్రాధాన్యత కల్పిస్తున్న ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళా సాధికారతకు కట్టుబడి ఉందని అన్నారు. మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని మహిళా సంఘాల ద్వారా మహిళలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతోనే రుణాలను అందజేసి ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి వైస్ చైర్మన్ కూరేళ్ల లింగస్వామి, ఎంపీ ఓ పద్మ, ఏపీ డి సరస్వతి, డిపిఎం మోహన్ రెడ్డి, ఏపీఎం యాదయ్య, డిజీ ఎం సత్తిరెడ్డి, సీసీలు జె.రేణుక, పి.నిజాత, రమణ, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బడి పిల్లలకు సీఎం కేసీఆర్ కానుక





**విద్యార్థులతో రుచికరమైన పోషకాలతో కూడిన బ్రేక్ ఫాస్ట్ చేసిన మంత్రి మల్లారెడ్డి**

మేడిపల్లి,విశాలభారతి: పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలోని మేడిపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో మంత్రి మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి. మాట్లాడుతూ ఇక్కడ ఉన్న వారి అందరికంటే నాకు స్టూడెంట్స్ అంటే ఇష్టం అందుకనే నేను ఇన్స్టిట్యూట్ లు కాలేజీలు పెట్టాను అందరూ బాగా చదువుకోవాలి మీరు పేద పిల్లలు అనుకోవద్దు మీరు జ్ఞానం ఉన్న పిల్లలు ఆసియా క్రీడల్లో బంగారు పతకం సాధించిన ఇషా సింగ్ ల మీరు ఒక ఇంజనీరింగ్ ఒక డాక్టర్ ఒక అబ్దుల్ కలాం కావాలి. మన తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్ కి దక్కుతుందని అన్నారు.
దేశంలోనే సర్కారు బడులలో పేద విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్. మధ్యాహ్న భోజనం పెట్టి విద్యార్థుల కడుపు నింపిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి. డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్. కార్పొరేటర్లు .కమీషనర్ నమ్య . డీఈవో విజయకుమారి. మేడిపల్లి తహసిల్దార్ హసీనా బిఆర్ఎస్ నాయకులు కార్యదర్శులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు

**ఆమనగల్లు, విశాలభారతి :** ఈ నెల 5న జరిగిన జాతీయ స్థాయి క్రీడా పోటీలు గోవాలో భగత్ సింగ్ ఫెడరేషన్ ఇండియా వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. క్రీడలలో తెలంగాణ జట్టు రెండవ స్థానంలో నిలిచింది. అందులో రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం రావిచెడ్ గ్రామానికి చెందిన మార్చ శివ కుమార్, హైదరాబాద్ కి చెందిన సనవత్ రోహిత్ ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు తెలంగాణ ఖోఖో టీం కోచ్ నక్క శివ తెలిపారు. ఈ సందర్భంగా రావిచెడ్ సర్పంచి భారతమ్మ విఠలయ్య గౌడ్, ఎంపీటీసీ గోపాల్ వారిని అభినందించారు.





# ఆశా కార్యకర్తల సమ్మెకు కాంగ్రెస్ నాయకుడు సునీల్ మద్దతు

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండల కేంద్రంలో ఆశ వర్కర్లు నిర్వహిస్తున్న సమ్మెకు కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్ కుమార్ మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్ల న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# అల్పాహార పథకంతో విద్యార్థులలో నూతనోత్సాహం

**కల్వకుర్తి శాసనసభ్యులు గుర్కా జైపాల్ యాదవ్**

**ఆమనగల్లు, విశాల భారతి:** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో పథకాలకు శ్రీకారం చుడుతూ ప్రజల్లో ఆనందం నింపుతూ వస్తున్నారని కల్వకుర్తి శాసనసభ్యులు జైపాల్ యాదవ్ అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సర్కారు బడిలో అల్పాహార పథకం ప్రవేశపెట్టిన శుక్రవారం ముఖ్యమంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. శుక్రవారం కల్వకుర్తి నియోజకవర్గం, కడ్తాల్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జడ్పిటిసి దశరత్ నాయక్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ యద్మ సత్యం, స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి, మండల విద్యాధికారి సర్దార్ నాయక్ లతో కలిసి సీఎం అల్పాహార పథకాన్ని ప్రారంభించారు. విద్యార్థుల్లో ఆరోగ్య సమస్యలకు చెక్ పెట్టేందుకు, వారి దృష్టి చదువుపై మరింత ఎక్కువగా ఉండేలా అల్పాహారం పథకం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే విద్యావ్యవస్థలో మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చినట్లు దేశంలో మరెక్కడ లేనివిధంగా ఆకర్షణీయమైన పథకాలతో విద్యావ్యవస్థను పటిష్టం చేసే విధంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లచ్చిరాం నాయక్, కుమార్, మండల రైతు కోఆర్డినేటర్ జోగు వీరయ్య, నరసింహ, స్థానిక ఉపసర్పంచ్ రామకృష్ణ, బిక్షపతి,రామచంద్రయ్య ప్రధానోపాధ్యాయులు జంగయ్య తదితరులు పాల్గొన్నారు.







# బతుకమ్మ చీరల పంపిణి

**ఆమనగల్లు, విశాల భారతి :** తలకొండపల్లి మండల చెన్నారం గ్రామపంచాయతీ లోని సీఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమనగల్లు మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి హాజరై పంపిణి చేశారు. అనంతరం చెన్నారం గ్రామపంచాయతీ బొడియ తండకు చెందిన నలుగురు యువకులకి ఏ ఆర్ కానిస్టేబుల్ రావడంతో మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పూలమాల వేసి శాలువతో సత్కరించి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వరలక్ష్మి రామాంజనేయులు,వార్డు సభ్యులు మాల్యా నాయక్, రమేష్ నాయక్, నాయకులు కృష్ణ రెడ్డి, మలేష్ నాయక్, జగన్ రెడ్డి, మహిళలు నాయకులు పాల్గొన్నారు



# ప్రతి ఆడపడుచుకు బతుకమ్మ పండుగ కానుక

**ఆమనగల్లు, విశాల భారతి :** రాష్ట్ర ప్రజలందరూ పండగను అంగరంగ వైభవంగా, సంతోషంగా జరుపుకోవాలనేదే ప్రభుత్వ ఆకాంక్ష అని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. కడ్తాల్ మండలం మైసిగండి గ్రామంలో ఆడపడుచులకు కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్మన్ సత్యం, సర్పంచ్ తులసిరాంతో కలిసి బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రంలో ప్రతి ఆడపడుచుకు బతుకమ్మ కానుకగా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చీరల పంపిణీ చేస్తున్నారని తెలిపారు. తెలుగింటి ఆడపడుచులంతా బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దశరథ్ నాయక్, ఎంపిటిసి లచ్చిరాం నాయక్, జోగు వీరయ్య హర్యానాయక్, వార్డు సభ్యులు ఆర్ పత్య నాయక్, రాజేష్ గౌడ్ ప్రేమ జవహర్లాల్ రాందాస్, మాజీ ఎంపిటిసి సక్రి శ్రీను, యువ సంఘాల మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# బతుకమ్మ చీరలు పంపిణి చేసిన ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ మున్సిపాలిటీ కి సంబందిచిన 3000 మంది ఆడపడుచులకు బతుకమ్మ కానుకగా ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన బతుకమ్మ కానుకను శుక్రవారం ఖెడ్ మున్సిపల్ పట్టణానికి చెందిన ఆడపడుచులకు ఎమ్మెల్యే మహారెడ్డీ భూపాల్ రెడ్డి బతుకమ్మ చీరలు పంపిణీ చేసారు. వారితో పాటుగా చైర్మన్ రుబిన నజీబ్, వైస్ చైర్మన్ పర్శు రామ్, కౌన్సిలర్స్, తదితరులు పాల్గొన్నారు.



# ఓకే కుటుంబంలో నలుగురికి పోలీస్ ఉద్యోగాలు

**నారాయఖేడ్, విశాల భారతి:** నూతనంగా ఏర్పడిన సిర్గాపూర్ మండల్ పరిధిలోని జముల తాండ అనేది ఓ మూలన విసిరేసినట్టు ఉండే తాండ. మొన్నటి వరకు ఆ తాండాకు రోడ్డు లేని పరిస్థితి. రెండు నెల్ల క్రితమే ఆ తాండకు రోడ్డు వేశారు. ఆ ఊరిలో ఉండే ప్రజలు వలస కూలీలుగా చెరుకు సీజన్ వచ్చిందంటే నిజాంబాద్, మెట్టుపల్లి, జైరాబాద్, లాంటి కర్మగారాలకు ఎడ్ల బండితో వెళ్లి చెరుకు నరికి కుటుంబాన్ని పోషించే వారు. భూమి ఉన్న అన్ని రాళ్లు రప్పలే ఉండడంతో ఎలాంటి పంట పండదు. అయితే అదే గ్రామమ్ లో నెహ్రూ నాయక్, మరో నీ దంపతులు తమ రెక్కల కష్టం మీదే ఆధారపడి తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించారు. వీరికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె. పెద్ద కుమారుని పేరు రమేష్, రెండవ కూతురు రోజా, మూడవ కుమారుడు సంతోష్. పెద్ద కుమారుని పెళ్లి కాగా అతని భార్య రేణుక, వీరు నలుగురు పోలీస్ జాబుకు ఎంపికయ్యారు. దీంతో ఆ కుటుంబంలో ఆనందం వెళ్లి విరిసింది ఆ గ్రామంలో కూడా ఈ నలుగురికి ఉద్యోగాలు రావడంతో సంతోషం వ్యక్తం చేశారు.



# టీఎన్జీవో భవన నిర్మాణంకు స్థలం కేటాయించాలి

**బాల్కొండ, విశాల భారతి:** టీఎన్జీవో భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని కోరుతూ భీమ్‌గల్ తహశీల్దార్ వెంకట రమణకు భీమ్‌గల్ తాలుక స్థాయి అధ్యక్షుడు రాజశేఖర్ అలాగే ప్రతినిధుల బృందం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ ఆరు మండలాల ఉద్యోగులు వివిధ పనుల నిమిత్తం భీమ్‌గల్ కి వస్తుంటారని వారి సమస్యలు పరిష్కారం, ఉద్యోగుల బాగోగుల గురించి భవనం అవసరం అని తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం కోసం స్థలం కేటాయించాలని కోరుతూ తహశీల్దార్ కి వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కుంట శ్రీనివాస్, కార్యదర్శి పురాస్తు నరేష్,ఆర్ఐ ధనంజయ్,సీనియర్ సహాయకులు సృజన,భార్గవ్,లక్పతి నవీన్, అరవింద్, గణేష్ పాల్గొన్నారు.



# ఉప్పలను సన్మానించిన ప్రజాప్రతినిధులు, నాయకులు

**ఆమనగల్లు, విశాల భారతి :** తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మిషన్ భగీరథ వైస్చై ర్మన్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్, ప్యాక్స్ చైర్మన్ గంప వెంకటేష్ హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.





# కల్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ చెక్కుల పంపిణి

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజక వర్గం భీమ్‌గల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 138 మంది లబ్దిదారులకు బిఆర్ఎస్ నాయకులు ఎంపిపి ఆర్మూర్ మహేష్, జెడ్పీటీసీ చౌట్ పల్లి రవి, మండల అధ్యక్షుడు దొనకంటి నర్సయ్య 1కోటి 38 లక్షల విలువ గల కల్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కల్యాణలక్ష్మీ, షాదీ ముభారక్ పథకం పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. బాల్కొండ నియోజకవర్గాని సీఎం కేసిఆర్ సహకారంతో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకట రమణ, ఎంపిడిఓ రాజేశ్వర్,జడ్పీ కోప్షన్ సభ్యుడు మొహిజ్,రైతు సమన్వయ జిల్లా కోర్డినేటర్ శర్మ నాయక్,కమ్మర్ పల్లి మార్కెట్ ఛైర్మన్ గుణ్ వీర్ రెడ్డి,సొసైటీ ఛైర్మన్ శివసారి నర్సయ్య,సర్పంచ్ లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు



# నేషనలిస్ట్ కాంగ్రెస్ రూరల్ అభ్యర్థిగా శివరాం మహారాజ్

- రూరల్ ఎమ్మెల్యే బరిలో బంజారా నాయకుడు
- అభ్యర్థిని ప్రకటించిన నేషనలిస్ట్ రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ యాదవ్

**నిజామాబాద్, విశాల భారతి**:నిజామాబాద్ జిల్లా రూరల్ నియోజకవర్గంలో మొట్ట మొదటి సారిగా బంజారా ముద్దుబిడ్డ నేషనలిస్ట్ కాంగ్రెస్ అభ్యర్థిగా ఇందల్వాయి మండలం దేవి గాడ్ దేవి తండా శివరాం మహారాజును అభ్యర్థిగా ప్రకటిస్తున్నట్లు రాష్ట్ర నేషనలిస్ట్ కాంగ్రెస్ అధ్యక్షుడు సునీల్ జాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నేషనలిస్ట్ కాంగ్రెస్ నిజామాబాద్ జిల్లా రూరల్ అభ్యర్థి శివరాం మహారాజ్ మాట్లాడుతూ.. బంజారా నాయకులకు రాజ్యాధికారం కోసం తాను కృషి చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నిజాంబాద్ జిల్లా రూరల్ నియోజకవర్గం నుండి తనను బరిలో నేషనలిస్ట్ కాంగ్రెస్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శివరాం మారాజు మాట్లాడుతూ.. తనకు ప్రజా సేవ చేయడానికి అవకాశం ఇచ్చిన నాయకులకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి, సబ్బండ వర్గాలకు, సామాజిక న్యాయం చేయడానికి అందరికంటే ముందుంటారని తెలిపారు.



# అల్పాహార పథకంతో విద్యార్థులలో నూతనోత్సాహం

- కల్వకుర్తి శాసనసభ్యులు గుర్క జైపాల్ యాదవ్

**ఆమనగల్లు, విశాల భారతి:**తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో పథకాలకు శ్రీకారం చుడుతూ ప్రజల్లో ఆనందం నింపుతూ వస్తున్నారని కల్వకుర్తి శాసనసభ్యులు జైపాల్ యాదవ్ అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సర్కారు బడిలో అల్పాహార పథకం ప్రవేశపెట్టిన శుక్రవారం ముఖ్యమంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. శుక్రవారం కల్వకుర్తి నియోజక వర్గం, కడ్తాల్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జడ్పిటిసి దశరత్ నాయక్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ యడ్మ సత్యం, స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి, మండల విద్యాధికారి సర్దార్ నాయక్ లతో కలిసి సీఎం అల్పాహార పథకాన్ని ప్రారంభించారు. విద్యార్థుల్లో ఆరోగ్య సమస్యలకు చెక్ పెట్టేందుకు, వారి దృష్టి చదువుపై మరింత ఎక్కువగా ఉండేలా అల్పాహారం పథకం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే విద్యావ్యవస్థలో మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చినట్లు దేశంలో మరెక్కడ లేనివిధంగా ఆకర్షణీయమైన పథకాలతో విద్యా వ్యవస్థను పటిష్టం చేసే విధంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లచ్చిరాం నాయక్, కుమార్, మండల రైతు కోఆర్డినేటర్ జోగు వీరయ్య, నరసింహ, స్థానిక ఉప సర్పంచ్ రామకృష్ణ, బిక్షపతి,రామచంద్రయ్య ప్రధానోపాధ్యాయులు జంగయ్య పాల్గొన్నారు.



# పోడు భూముల పట్టాలు పంపిణీ

**బాల్కొండ, విశాల భారతి:**బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలంలోని 69 మంది గిరిజనులకు పోడు భూముల పట్టాలు బిఆర్ఎస్ ఎంపిపి ఆర్మూర్ మహేష్, జెడ్పీటీసీ చౌట్ పల్లి రవి, మండల అధ్యక్షుడు దొనకంటి నర్సయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనులకు పోడు భూముల పట్టాల పంపణీ ఒక్క సీఎం కేసిఆర్ తోనే సాధ్యమయ్యింది అని అన్నారు. గతంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అందించాల్సిన పోడు భూముల పట్టాలు కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా ఆగిపోయిందని అన్నారు. వాటిని శుక్రవారం లబ్దిదారులకు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకట రమణ,జడ్పీ కోప్షన్ సభ్యుడు మొయిజ్, సొసైటీ ఛైర్మన్ శివసారి నర్సయ్య,సర్పంచ్ లు,ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎబివిపి నిరసన దీక్ష

- సంఘీభావం తెలిపిన ఏబీవీపీ పూర్వ నాయకులు
- విద్యారంగ సమస్యలపై ఏబీవీపీ అలుపెరుగని పోరాటం



**ఆమనగల్లు, విశాలభారతి:**విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి ఏబీవీపీ నాయకులు నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు ఏబీవీపీ పూర్వ నాయకులు శ్రీకాంత్ సింగ్, వరికుప్పల శీను, పాతకోట శ్రీశైలం సంఘీభావం తెలిపి దీక్షలో కూర్చున్నారు. ఇందులో భాగంగా వారికి పూలమాలలు వేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ 2018 ఎన్నికల్లో భాగంగా ఆమనగల్లు సభలో విద్యారంగంపై ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీలు ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. ఆమనగల్లులో అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం వెంటనే పూర్తి చేయాలనీ, డిగ్రీకళాశాలకు, పాలిటెక్నిక్ కళాశాలకు భవనం ఏర్పాటు చేయాలని, ఆమనగల్లు నుండి దిల్ సుఖ్ నగర్ తరలించిన బీసీ హాస్టల్ తిరిగి పున: ప్రారంభించాలని, షాబాద్ లో ఉన్నబాలికల గురుకుల హాస్టల్ తిరిగి ఆమనగల్లులో ప్రారంభించాలని, శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ బస్టాండ్ హై స్కూల్ భవనాన్ని మార్చి నూతన భవనం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. అనంతరం ఏబీవీపీ పూర్వ నాయకులు శ్రీకాంత్ సింగ్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై ఏబీవీపీ అలుపెరుగని పోరాటం చేసిందని, ఎన్నో ఉద్యమాలు, దీక్షలు చేపట్టి ప్రభుత్వాల మెడలు వచ్చిందన్నారు. ఈ దీక్షలో రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్ కదండి శ్రీరామ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోరెటి భరత్, ఏబీవీపీ నాయకులు కోట్ర సురేష్, మొక్తల సాయి, తరుణ్ నాయక్, శివ గౌడ్, మల్లేష్, సుమన్ నాయక్ బద్రు నాయక్, శంకర్, సాయి, సునీల్ నాయక్, శివ ముదిరాజ్, సిద్ధు, నందు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# కామారెడ్డి బీఆర్ఎస్‌లో ఎవరికివారే..

- చక్కదిద్దే పనిలో రామన్న...
- సమన్వయం లేని నేతలతో దిక్కుతోచని స్థితిలో క్యాడర్
- పరిస్థితిపై ఆరా తీసిన కేసీఆర్..



**నిజామాబాద్, విశాల భారతి:**కామారెడ్డి బరి నుంచి గులాబీ దళపతి పోటీకి దిగడంతో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు బూస్టింగ్ వచ్చిందని భావించారంతా. కానీ అక్కడే అసలు సమస్యలు తిష్టవేశాయి. పార్టీ పరిస్థితి దినదినం ఇక్కడే మరింత అధ్వానంగా మారుతూ వస్తోంది. నేతల మధ్య సమన్వయం లేదు. క్యాడర్‌లో తీవ్ర అయోమయం. నిధులు వస్తూనే ఉన్నా.. ఎంత హైప్ పెంచాలని చూసినా.. అక్కడ పార్టీకి అనుకున్నంత బలం రావడం లేదు. కారణం స్థానిక నేతలే. ఎమ్మెల్సీ కవితతో పాటు పలు కార్యక్రమాలు చేయాలని తొలత అధిష్టానం పిలుపునిచ్చింది. స్థానిక నేతలకు సూచనలు చేసింది. కానీ అవేవీ కానీయలేదు. ఆమెను రానీయలేదు. ఇది ఇలాగే కొనసాగుతూ వస్తోంది. లోకల్ ఎమ్మెల్యే గంప గోవర్దన్‌కు, మున్సిపల్ చైర్ పర్సన్ తదితర నేతలకు ఇక్కడ పొసగడం లేదు. ఎవరికి వారే యమునా తీరే. ముందే అక్కడ లోకల్ లీడర్లపై తీవ్ర వ్యతిరేకత. దానికి తోడు అందరినీ కలుపుకుపోయే మనస్తత్వం లేకపోవడం.. మరింత గ్యాప్‌ను పెంచింది. ఏకంగా గులాబీ దళపతే ఇక్కడ నుంచి పోటీ చేస్తున్నాడంటే అక్కడ పార్టీ పరిస్థితి ఎలా ఉండాలె..? క్యాడర్‌లో ఎంతటి జోష్ నిండి ఉండాలె. కానీ అది లేకపోగా.. తీవ్ర అయోమయంలో పార్టీ క్యాడర్ కొట్టుమిట్టాడుతోంది ఇక్కడ. దీంతో అధినేత కేసీఆర్ ఇక్కడ పరిస్థితులపై ప్రత్యేకంగా నజర్ పెట్టినట్టు తెలిసింది. కవితను కలుపుకుపోని లోకల్ లీడర్లకు రామన్ననే సరైనోడు అని తేల్చాడు. కామారెడ్డి బీఆరెస్ పార్టీ పరిస్థితిని చక్కదిద్దేందుకు మంత్రి కేటీఆర్‌ను రంగంలోకి దింపాడు కేసీఆర్. శనివారం కామారెడ్డి కార్యకర్తల సమావేశానికి పిలుపునిచ్చాడు కేటీఆర్. దాదాపు పదివేల మంది కార్యకర్తలు, నాయకులతో ప్రత్యేకంగా సమావేశం కానున్నాడు. ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా మారిన పార్టీ పరిస్థితిని చక్కదిద్ది దిశానిర్దేశం చేసేందుకు నడుం బిగించాడు యువనేత.



# అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యుడు తల్లోజు ఆచారి...

**ఆమనగల్లు, విశాల భారతి :**ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొనిరావాలని మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యుడు తల్లోజు ఆచారి అన్నారు. శుక్రవారం 15వ వార్డులోని శివాలయం కాలనీ, ప్రతిభనగర్ కాలని, ఉదయ్ నగర్ కాలనీ వెళ్లే మార్గంలో 60 లక్షలతో 500 మీటర్ల వరకు చేపట్టుతున్న సీసీ రోడ్డు పనులను కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్ తో కలిసి ఆచారి ప్రారంభించారు. పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ ఛైర్మెన్ రాంపాల్ నాయక్,నాయకులూ గోరటి నర్సింహా, ఆరుకల కృష్ణయ్య, యాదయ్య, నర్సింహా, రమేష్, యాదగిరి,వడ్డే రాజు,నాగిళ్ల లక్ష్మణ్,రవి,శ్రీను,కృష్ణయ్య,రాములు, వెంకటేష్ సాయి, కాలనీ వాసులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు

# అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ గా బొమ్మరాసీపేట










- 7 ఎకరాల్లో భారీ షెడ్లు ఏర్పాటు
- ప్రభుత్వ ఖజానాకు 24 లక్షల గండి కొట్టిన సర్పంచ్ భర్త

**శామీర్ పేట్ ,విశాలభారతి:** మేడ్చల్ జిల్లా, శామీర్ పేట్ మండల పరిధిలోని బొమ్మరాసి పేట గ్రామ పంచాయతీ పేరు ఎత్తడానికి భయపెట్టే లా అక్రమ కట్టడాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిపోయింది. దీని అంతటికి కారణం సర్పంచ్ భర్త ఆయనకు వత్తాసు పలికి సహకరించిన కార్యదర్శి. ఒక ప్రభుత్వ అధికారి ఐవుండి ప్రభుత్వం జీతం తీసుకుంటూ అది చాలదన్నట్లు తప్పుడు పనులకు సహకరిస్తున్న అధికారి కార్యదర్శి గతంలో అలియాబాద్ గ్రామ పంచాయతీ కార్యదర్శి విధులు నిర్వహిస్తూ దానితోపాటు బాబా కూడా బోమరాసిపేట్ గ్రామ పంచాయతీలు చూసుకునే తరుణంలో వచ్చిన సదవకాశాన్ని వదులుకోవడం ఇష్టం లేక తప్పుడు పనులు చేస్తూ అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తూ దొరికిన కాడికి దంచుకున్నాడు. సర్వే నంబర్ 351/పి, 352/పి లో గల 7ఎకరాలలో బారిఎత్తున రెండు షెడ్ల నిర్మాణం చేపడుతున్న తరుణంలో గ్రామపంచాయతీ తీర్మానంలో 28 లక్షలు పన్ను విధించడం జరిగింది. సర్పంచ్ భర్త మహేందర్ కార్యదర్శి ఇద్దరు కలిసి 28 లక్షల పన్నుని కాస్త 4 లక్షల రూపాయలు గ్రామ పంచాయతీకి పన్ను రూపంలో చెల్లించి మిగతా 24 లక్షలు ప్రభుత్వానికి గండీకోట్టిన గనులు వీరిద్దరూ సర్పంచ్ భర్త అండదండలతో అలా ఇద్దరు కలిసి దొరికిన కాడికి దోచుకోవడం ప్రారంభించారు. షెడ్డు కు సంబంధించిన పర్మిషన్ కాపీలు గాని ఏ డాక్యుమెంట్ అడిగిన వారు చెప్పే సమాధానం చాలా విచిత్రంగా ఉంటుంది. ఇప్పటికైనా అధికారులు వీరిద్దరిని ఆ షెడ్డు సంబంధించిన అన్ని విషయాలు ఆరా తీస్తే



మింగిన 24 లక్షల రూపాయలు తీసుకొచ్చి ప్రభుత్వానికి చెల్లించేలా ఉన్నతాధికారులు గ్రామ పంచాయతీకి సందర్శించి రికార్డ్ చూస్తే అర్థమవుతుందని వార్డ్ మెంబర్లు ఎంపీటీసీ తెలుపుతున్నారు.





# శ్రీ లక్ష్మి నారాయణ స్వామి ఆలయ నూతన చైర్మెన్,ధర్మకర్తల ప్రమాణస్వీకారం

**మేడ్చల్ విశాలభారతి:** రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. గురువారం గుండ్ల పోచంపల్లిలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయ కమిటి ప్రమాణస్వీకారం కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈఓ కృష్ణమాచారి ఆలయ నూతన చైర్మన్ గా దానమ్మగారి కృష్ణారెడ్డి, ధర్మకర్తలు గా మధుసూదన్ రెడ్డి, ప్రదీప్ వర్మ, మధు ముదిరాజ్, డప్పు ప్రమీల లను ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ నూతన చైర్మెన్, దర్మకర్తలకు మంత్రి మల్లారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం కేసీఆర్ కేవలం ప్రజాసేవకుడే కాదని, దైవ సేవకుడిగా సైతం సేవలందిస్తున్నారని కొనియాడారు. యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామి ఆలయాన్ని మహా దివ్యక్షేత్రంగా పునర్నిర్మించామని గుర్తుచేశారు. సీఎం కేసీఆర్ కృషితో రాష్ట్రంలోని దేవాలయాలకు ప్రత్యేక నిధులు కేటాయిస్తూ వాటి అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. తిరుపతి తరహాలో యాదాద్రి ఆలయం అభివృద్ధి జరిగిందని ఇందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి ఎంతో గొప్పదన్నారు. గుండ్లపోచంపల్లిలో శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయం 400 సంవత్సరాల చరిత్ర కలిగిన అక్కన మదన్న కాలం నాటి దేవాలయం అని ఈ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి మల్లారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, గుండ్లపోచంపల్లి చైర్ పర్సన్ మద్దుల లక్ష్మీ, వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు అమరం జైపాల్ రెడ్డి, దొడ్ల మల్లికార్జున్, అమరం హేమంత్ రెడ్డి, భేరి బాలరాజు, చింత పెంటయ్య, కో అప్షన్ సభ్యుడు దేవేందర్, మున్సిపల్ కమిషనర్ రాములు, నాయకులు జనార్దన్ రెడ్డి, యాదగిరి గౌడ్, సత్తిరెడ్డి, డప్పు మహేష్, సురేష్, జగన్ తదితరులు పాల్గొన్నారు...

**ఆలయ అభివృద్ధి నిరంతరం పాటు పడతా:- దామన్నగారి కృష్ణారెడ్డి**

గుండ్లపోచంపల్లిలో అక్కన్న మాదన్నల కాలం నాటి పూరతమైన,ఎంతో చరిత్ర కలిగిన శ్రీ లక్ష్మి నారాయణ స్వామి దేవాలయ చైర్మెన్ భాద్యతలు స్వీకరించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని దామన్నగారి కృష్ణారెడ్డి అన్నారు.ఎంతో పేరుప్రఖ్యాతలు ఉన్న ఆలయానికి సేవ చేసుకునే భాగ్యం దక్కడం ఆనందంగా ఉందన్నారు.ఆలయాన్ని మరింత అభివృద్ధి పరిచి భక్తులకు అన్ని వసతులు కల్పించేందుకు నిరంతరం పాటు పడతామని తెలిపారు.



## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయిన విద్యార్థులకు అభినందనలు

**నల్గొండ ,విశాలభారతి:**మహాత్మా జ్యోతిబా పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల బండ్లగుడా నాగారం నందు ఉన్న బహదూర్‌పూరా, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బాయ్స్, విద్యార్థులు హైదరాబాద్ జిల్లా స్థాయిలో జరిగిన గేమ్స్& స్పోర్ట్స్ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబరిచి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయినా విద్యార్థులను, పి.ఈ.టిలను, ప్రిన్సిపాల్స్ పి,ఎన్ చారి అంజన్న మరియు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ పోటీలలో వాలీబాల్ అండర్ 19 విభాగంలో ప్రథమ బహుమతి, అండర్ 14 విభాగంలో ద్వితీయ బహుమతి, ఖో ఖో ప్రథమ, కబ్బడి ద్వితీయ, టెన్నికాయిట్ ద్వితీయ, చేస్ ద్వితీయ లాంగ్ జంప్ , 100, 400,ల మీటర్ల పరుగు పందెంలో మొదటి, 200, మీటర్లలో ద్వితీయ , 400 రిలేలో తృతీయ అండర్ 17 విభాగంలో టెన్నికాయిట్, హైజంప్, 3 కిలోమీటర్ల పరుగు పందెంలో,మొదటి. బహుమతులు సాధించినట్లు తెలిపారు.

# న్యూస్ క్లిక్ పై దాడులు భావప్రకటక స్వేచ్ఛను అడ్డుకోవడమే

- **టీడబ్ల్యూజేఎఫ్, హెచ్యూజే నిరసన ర్యాలీలో వక్తలు**




**హైదరాబాద్,విశాలభారతి:**పాలకులు మీడియా స్వేచ్ఛను హరిస్తే ఖబడ్దార్ ఊరుకోబోమని పలువురు వక్తలు హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వమైనా, రాష్ట్ర ప్రభుత్వమైనా మీడియా స్వేచ్ఛను హరించడం అంటే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీలో న్యూస్ క్లిక్ తో పాటు పలు మీడియా సంస్థలపై, జర్నలిస్టులపై ఈడీ, ఢిల్లీ పోలీసులు జరిగిన దాడులను ఖండిస్తూ శుక్రవారం హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్), హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్(హెచ్‌యూజే) ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎడిటర్లు తెలకపల్లి రవి, ఎస్. వినయకుమార్, ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోమయ్య, బి.బసవపున్నయ్య మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ వైఖరిని ముక్తకంఠంతో ఖండించారు. కేంద్ర ప్రభుత్వం అప్రకటిత ఎమర్జెన్సీని అమలు చేస్తూ మీడియా మీద, పౌర సంస్థల మీద ఉక్కుపాదం మోపడం సహించారనిదనీ అన్నారు. న్యూస్ క్లిక్ పోర్టల్ కార్యాలయంపైన, అందులో పని చేస్తున్న 47 మంది జర్నలిస్టులపైన ఢిల్లీ పోలీసులు దాడులు జరిపిన తీరు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగిస్తుందని అన్నారు. ఎందుకు సోదాలు జరుపుతున్నారో, ఎందుకు అరెస్టులు చేస్తున్నారో చెప్పకుండా చీకటి రోజులను గుర్తు చేసే విధంగా ఢిల్లీ స్పెషల్ బ్రాంచ్ పోలీసులు వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తనకు వ్యతిరేకంగా వార్తా కథనాలు ఇస్తున్నారనే కక్షతో మీడియా సంస్థలను బెదిరించి తన గుప్పిట్లో పెట్టుకునేందుకు ఇలాంటి దాడులకు పాల్పడుతున్నదని వారు ఆరోపించారు. కఠినమైన ఉపా చట్టం కింద కేసులు నమోదు చేస్తున్నామని చెప్తున్న పోలీసులు ముందుగా ఎఫ్ఐఆర్ ఎందుకు దాఖలు చేయడం లేదో చెప్పడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చైనా పెట్టుబడులను బూచిగా చూపి ప్రజాస్వామ్యాన్ని హరించాలని చూస్తున్నారని ఆరోపించారు. మీడియా సంస్థపైన, జర్నలిస్టులపైన పాలకులు చేస్తున్న దాడులను ఆపకపోతే దేశవ్యాప్తంగా ఆందోళన తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ యూజే అధ్యక్ష కార్యదర్శులు అరుణ్ కుమార్, జగదీష్, ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్, గండ్ర నవీన్, రాజశేఖర్, గుడిగ రఘు, తన్నీరు శ్రీనివాస్, మధుకర్, హెచ్యూజే నాయకులు క్రాంతి, మాధవరావు, డేగ కుమార్, విజయ తదితరులు పాల్గొన్నారు. కాగా, కార్యక్రమానికి ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి ఆనందం, లాయర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు (ఐలు) పార్థసారధి, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ తదితరులు మద్దతు ప్రకటించి మాట్లాడారు.



## ఏఐఎస్ఎఫ్ పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తూ బలమైన విద్యార్థి ఉద్యమాలు నిర్మించండి.

- **ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు ఉస్మానియా యూనివర్సిటీ మాజీ జాయింట్ రిజిస్ట్రార్ ఉప్పరి ఎల్లేష్**

**హైదరాబాద్,విశాలభారతి:**బీహార్ రాష్ట్రం బేగుసరై నగరంలో సెప్టెంబర్ 27 నుండి అక్టోబర్ 1 తేదీ వరకు జరిగిన అఖిల భారత విద్యార్థి సమాఖ్య జాతీయ మహాసభలకు ఓయూ మాజీ జాయింట్ రిజిస్ట్రార్ & ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకుడు ఉప్పరి ఎల్లేష్ ప్రత్యేక ఆహ్వానితుడి విభాగంలో హాజరయ్యారు. ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులుగా రిలీవ్ అవుతున్న పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన శుభం బెనర్జీని ప్రత్యేకంగా అభినందించారు. ఎందుకంటే ఈశాన్య భారతదేశంలో ఏఐఎస్ఎఫ్ సంఘాన్ని నూతన రాష్ట్రాలకు విస్తరించి, పటిష్టపరిచి బలమైన ఉద్యమాలు నిర్మించడంలో కీలకపాత్ర వహించారని భవిష్యత్తులో కూడా ఆ పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ పార్టీలో పనిచేస్తూ సమ సమాజ స్థాపనకు కృషి చేయాలని అన్నారు. 30వ జాతీయ మహాసభలో నూతనంగా అధ్యక్షులు మిక్కీ మహేశరి ఎన్నికైన జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్ శ్రీరంగరాజ్ లకు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా ఏఐఎస్ఎఫ్ పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బలమైన పోరాటాలను నిర్మించాలని ఏఐఎస్ఎఫ్ లక్ష్యమైన అందరికీ నాణ్యమైన ఉచిత విద్యతోపాటు శాస్త్రీయ విలువలు తో కూడిన విద్యా విద్యా విధానానికి నిరంతరం పోరాడాలని తెలియజేశారు




## బచ్చోడు గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలి

- **మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు వినతి పత్రం**

**తిరుమలాయపాలెం, విశాల భారతి:** తిరుమలయపాలెం మండలంలోని బచ్చోడు గ్రామ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేర్చాలని శుక్రవారం రాష్ట్ర పంచాయతీ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు హనుమకొండ గెస్ట్ హౌస్ లో 18 గ్రామాల, 8 మంది ఎంపీటీసీల తీర్మానాలతో కూడిన 25 గ్రామాలను కలిపి వినతి పత్రం ఇచ్చారు. మండలం ఏర్పాటు చేయాలని పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి, ఎంపీ నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లా కలెక్టర్‌కు ఇతర ప్రజాప్రతినిధులకు ఏడేండ్లుగా వినతిపత్రాలు ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఇటీవల కాలంలో 10 మండలాలను ఏర్పాటు చేశారు. అందులో భాగంగా తిరుమలయపాలెం మండలం ఖమ్మం నగరానికి దగ్గర్లో ఉన్నందున మండలంలో ఉన్నటువంటి ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉంటుంది అందుకోసం చుట్టూ 25 గ్రామపంచాయతీలకు అనుకూలంగా ఉన్న సెంటరు గా ఉన్నటువంటి బచ్చోడు గ్రామాన్ని నూతన మండల కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే ప్రజలకి పరిపాల సౌలభ్యంగా ఉంటుందని రాష్ట్ర పంచాయతీ ఎర్రబెల్లి దయాకర్ రావు, కి వివరించారు. వారు వెంటనే స్పందించి ప్రభుత్వ ఉన్నతాధికారులకు బచ్చోడు మండలం పై సమగ్రమైన సర్వే నిర్వహించి కావాల్సిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు బచ్చోడు మండలానికి కావలసినటువంటి అన్ని వసతులు కలిగినటువంటి గ్రామాన్ని మూడు జిల్లాల సరిహద్దుగా ఉన్న అటువంటి మండలాన్ని చేస్తే ఆర్థికపరంగా విద్యాపరంగా, వైద్య, పరంగా వ్యాపార లావాదేవీలకు రవాణా, సౌకర్యాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని మంత్రికి వివరించడం జరిగింది పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధుసూదన్ , బాధ్యతలు తీసుకొని బచ్చోడు గ్రామాన్ని మండల కేంద్రంగా వచ్చే ఎన్నికల ముందు ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో బచ్చోడు మండల సాధన కమిటీ నాయకులు తాటికొండ అనంత చారి, పల్లె మల్లయ్య, తిమ్మిడి హనుమంతరావు, బచ్చోడు ఎంపీటీసీ గుగులోత్ పాపా నాయక్ , వెన్నబోయిన శ్రీనివాసరావు, గొర్రెపాటి రమేష్, వేములపల్లి రామయ్య, తాటికొండ ధర్మాచారి, గుండమల్ల ఉపేందర్ ,పెరుమళ్ళ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**అడ్డగూడూరు, విశాల భారతి :**

అడ్డగూడూరు మండల కేంద్రంలో రూ.9.5 లక్షల వ్యయంతో కొత్తగా నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనాన్ని ప్రారంభించి, అనంతరం దళిత బంధు పథకం అవగాహన కార్యక్రమంలో మాట్లాడిన తుంగతుర్తి ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్ ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు ఎంపీపీ దర్శనాల అంజయ్య, జడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి, అయోధ్య బీఆర్ఎస్‌మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, పీఏసీఎస్‌చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, అడ్డగూడూరు సర్పంచ్ బాలముల త్రివేణి దుర్గయ్య, బీఆర్ఎస్ గ్రామ సర్పంచ్‌లు బీఆర్ఎస్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు

**దేవరుప్పుల, విశాల భారతి:** దేవరుప్పుల మండలం, పెద్ద మదూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ వార్డు మెంబర్, నాయకులు పలువురు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌పార్టీ లో చేరారు. వారికి మంత్రి ఎర్రబెల్లి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని, సీఎం కేసీఆర్ మరోసారి అధికారంలోకి తీసుకురావడానికి తమ వంతు కృషి చేయాలని మంత్రి ఎర్రబెల్లి వారితో అన్నారు. పార్టీలో చేరిన వారిలో పాలకుర్తి నియోజక వర్గం దేవరుప్పుల మండలం పెద్దమదూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, ఆ గ్రామ వార్డు సభ్యులు మునుగొండ యాదమ్మ, మునుగొండ మల్లయ్య, మునుగొండ గణేష్, మునిగొండ శ్రీనివాస్, గోకారపు యాకన్న, మునిగె జలంధర్, తిక్కుర్తి రాజు, ఇక్కుర్తి రాజు, పెరికె కోటేష్, మునిగొండ అశోక్, మునిగొండ మల్లయ్య, మునిగొండ అబ్బయ్య, బత్తిని గణేష్, గోకారపు భరత్, గోకారపు కళమ్మ, మునిగొండ శారద, మునిగె కళ్యాణి, బత్తిని ప్రమీల, మునిగొండ యాకమ్మ, పెరిక లలిత, జోగు యాదమ్మ తదితరులు ఉన్నారు.

## ‘14న బతుకమ్మ, 23న దసరా జరుపుకోవాలి’

**శాలిగౌరారం, విశాలభారతి:** పండుగల తేదీలలో సందేహాలు వచ్చినందున శాలిగౌరారం మండల బ్రాహ్మణులు సమావేశమయ్యి పండుగల తేదీలను నిర్ణయించారు.ఈ నెల 14 న శనివారం న ఎంగిలి పువ్వు బతుకమ్మ పండుగ జరుపుకోవాలని, అలాగే దేవి నవరాత్రులు నిర్వహించుకోవడానికి 15 న ఆదివారం దుర్గా దేవి విగ్రహాలు ప్రతిష్టుకోవాడానికి కలష స్థాపన చేసుకోవాలన్నారు. 22 న ఆదివారం సద్దుల బతుకమ్మ పండుగను 23న సోమవారం (విజయ దశిమి ) దసరా పండుగను జరుపుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల బ్రాహ్మణులు వావిలాల వేణునాథ శర్మ,రామడుగు వెంకట్రామశర్మ, కొడవటికంటి సుబ్రమణ్య శర్మ,కొండగడప వెంకటేశ్వర శర్మ, కోడూరు ప్రశాంత్ శర్మ, వావిలాల రామలింగయ్య శర్మ,పులి రామకృష్ణ శర్మ, ఇరుగంటి లక్ష్మి నరసింహ శర్మ,జి.యన్. వెంకటేశ్వర శర్మ, జయరాములు శర్మ, లక్ష్మి ప్రసాద్ శర్మ పాల్గొన్నారు.



## కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

- **మల్లిఖార్జున ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక**

**ఆమనగల్లు, విశాల భారతి :**అధికార పార్టీ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం ఉదయం ఢిల్లీకి బయలుదేరిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ లు టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, వేణుగోపాల్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆమనగల్లు, కడ్తాల్ ఎంపీపీలు అనిత, కమ్లిలతో పాటు నియోజకవర్గానికి చెందిన సుమారు 150ముఖ్య నాయకులు కాంగ్రెస్ లో చేరారు.



## కోతుల విముక్తి కోసం సోమసుందర్ కృషి భేష్

- **ఎర్రబెల్లి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఉషాదయాకర్ రావు**

**దేవరుప్పుల, విశాల భారతి:** దేవరుప్పుల మండల ప్రజలను కోతుల బాధ నుంచి విముక్తి కలిగించడానికి ఏల సోమ సుందర్ చేస్తున్న కృషి అభినందనీయమని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు అన్నారు. మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు ఏల సోమ సుందర్ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు తిరుపతి మంకీ క్యాచర్స్ స్పెషల్ టీమ్ ను మండల కేంద్రానికి పిలిపించి శ్రీకారం చుట్టిన విషయం తెలిసినదే. అందులో భాగంగానే మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల ఆవరణలో కోతుల బెడతతో విద్యార్థులు, పాఠశాల పరిసర ప్రాంత ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని కోతులను పట్టే బోన్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేయించడం జరిగింది. మంకీ క్యాచర్స్ ఆ బోనుతో దాదాపు 100 కోతులను పట్టారు. ప్రజల బాగు కోసం ఏల సుందర్ కోతుల సమస్య పరిష్కారం దిశగా చేపట్టిన ఈ అద్భుతమైన కార్యక్రమాన్ని శుక్రవారం ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు వీక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుందర్ చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో ఆదర్శనీయమని ప్రజల బాగు కోసం కృషి చేస్తున్న సుందర్ ను ఉషా దయాకర్ రావు ప్రత్యేకించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఈదునూరి రమాదేవి,మండల రైతు కోఆర్డినేటర్ ఈదునూరి నరసింహారెడ్డి, నాయకులు జోగు వీరాస్వామి, పలుసం నర్సింహులు, బిట్ల నరేష్, ఆలకుంట్ల వెంకన్న, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ కార్యకర్తలను పరామర్శించిన ఎర్రబెల్లి ఉషా

**దేవరుప్పుల, విశాల భారతి:** దేవరుప్పుల మండలం.. నీర్మాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఝాన్సీ రెడ్డి సంకల్పయాత్ర సభలో నిన్న రాత్రి కాంగ్రెస్ పార్టీ నాయకులకు, బీఆర్ఎస్ నాయకులకు జరిగిన ఘర్షణలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు ఇంటి మల్లారెడ్డి, ఉద్యమకారుడు మేడ చిరంజీవి కి గాయాలు కాగా వారు జిల్లా కేంద్రంలోని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. శుక్రవారం రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి, ఎర్రబెల్లి దయాకర్ రావు ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు హాస్పిటల్ కు వెళ్ళి పరామర్శించారు. వారితో పాటు మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, జిల్లా నాయకులు పల్లా సుందర్ రామిరెడ్డి, మాజీ ఎంపిపి కొల్లూరి సోమన్న,నియోజకవర్గ అధికార ప్రతినిధి మేకపోతుల ఆంజనేయులు,వర్కింగ్ ప్రెసిడెంట్ దరావత్ రామ్ సింగ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు గడ్డం రాజు, ఏఎంసీ డైరెక్టర్ కొత్త జలంధర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కూతాటి, నర్సింహులు,వంగ అర్జున్, మేకపోతుల నర్సింహులు, మేడ సోమ నర్సయ్య, పల్లెర్ల నవీన్, మేడ దయాకర్ రాపాక రోషాలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామ్ రావు మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, విశాల భారతి:**సిర్గపూర్ మండలం జెమ్లు తాండా సర్పంచ్ దివ్య జ్యోతి చరణ్ సింగ్ ఏర్పాటు చేసిన సంత్ శ్రీ రామ్ రావు మహారాజ్ విగ్రహాన్ని వారి శిష్యులైన ప్రేమ మహారాజ్ తో కలిసి ఎమ్మెల్యే మహా రెడ్డీ భూపాల్ రెడ్డి ఆవిష్కరించారు. వారితో పాటుగా రమేశ్ చౌహాన్, జెడ్పీటీసీ లక్ష్మీ బాయి రవీందర్ నాయక్,సర్పంచ్ దివ్యజ్యోతి చరణ్ సింగ్,ఎంపీపీ మహిపాల్ రెడ్డీ, స్థానిక నాయకులూ పాల్గొన్నరు.






# ‘మేడమ్ టుస్సాడ్స్ దుబాయ్’లో ఐకాన్ స్టార్


‘పుష్ప’ చిత్రంలోని నటనకు గానూ ఇటీవలే నేషనల్ అవార్డును పొందిన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఇప్పుడు మరో అరుదైన ఘనతను సాధించారు. ‘మేడమ్ టుస్సాడ్స్ దుబాయ్’లో మైనపు విగ్రహం ఉన్న మొదటి తెలుగు నటుడిగా ఐకాన్ స్టార్ రికార్డ్ క్రియేట్ చేయబోతున్నారు. తాజాగా ‘మేడమ్ టుస్సాడ్స్ దుబాయ్’ వారు అల్లు అర్జున్ కొలతలు తీసుకుంటున్న వీడియో ఒకటి వైరల్ అవుతోన్న విషయం తెలిసిందే. ఈ వీడియోలో అల్లు అర్జున్ నల్లటి సూట్ ధరించి కనిపిస్తున్నారు. ఈ సంవత్సర ప్రారంభంలో దుబాయ్‌లోని మేడమ్ టుస్సాడ్స్‌లో ప్రముఖుల మరియు కళాకారుల మధ్య ఒక సిట్టింగ్ జరిగింది. ఇందులో ఒక్కొక్కరి నుంచి 200కి పైగా కొలతలను వారు సేకరించారు. అద్భుతమైన మైనపు విగ్రహాలను రూపొందించడానికి డిటైల్డ్‌గా కొలతలు తీసుకునే ప్రక్రియ ఎప్పటి నుంచో ఉంది. ఈ కొలతలతో వారు రూపొందించే విగ్రహాల పక్కన ఒరిజనల్ వ్యక్తులు నిలబడినా.. ఎవరు నార్మల్ పర్సనో కనిపెట్టడం కష్టమయ్యేంత అద్భుతంగా మైనపు విగ్రహాన్ని రూపొందిస్తారు. అల్లు అర్జున్ నేడు ప్రపంచానికి తెలిసిన నటుడు. తన విలక్షణమైన నటనతో గ్లోబల్ రేంజ్ గుర్తింపును సొంతం చేసుకున్నారు. నేషనల్ అవార్డు పొందిన తొలి తెలుగు హీరోగా చరిత్ర సృష్టించడమే కాకుండా.. ప్రాంతీయ సరిహద్దులను అధిగమించారు.

# 'లియో' పవర్ ప్యాక్డ్ ట్రైలర్ విడుదల



దళపతి విజయ్, లోకేష్ కనగరాజ్ క్రేజీ ప్రాజెక్ట్ 'లియో' కోసం దేశవ్యాప్తంగా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం ప్రొమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేశాయి. 7 స్క్రీన్ స్టూడియోపై ఎస్ ఎస్ లలిత్ కుమార్ నిర్మిస్తుండగా, జగదీష్ పళనిసామి సహనిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రంలో విజయ్ సరసన త్రిష కృష్ణన్ కథానాయికగా నటిస్తుండగా, సంజయ్ దత్, ప్రియా ఆనంద్, అర్జున్ సర్జా, గౌతమ్ మీనన్, మిస్కిన్, మన్సూర్ అలీఖాన్, మాథ్యూ థామస్ ఇతర ముఖ్య పాత్రలు పోహిస్తున్నారు. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న లియో ట్రైలర్ ని మేకర్స్ ఈ రోజు విడుదల చేశారు. ‘‘ ఒక సీరియల్ కిల్లర్ నడి రోడ్డు మీద గుడ్డిగా షూట్ చేస్తున్నాడు. ఆల్రెడీ రోడ్ మీద చాలా మంది చనిపోయారు. హీ ఈజ్ నొటోరియస్. వాడు అందరినీ కాలుస్తున్నాడు. అప్పుడు ఒక పోలీస్ ఆఫీసర్ ధైర్యంగా సింహం లా వచ్చి ఆ సీరియల్ కిల్లర్ తిరిగి కాల్చాడు. పోలీస్ ఆఫీసర్ గన్ రీలోడ్ చేసే గ్యాప్ లో సీరియల్ కిల్లర్ కాల్చాడు. ఇప్పుడు ఆ పోలీస్ ఆఫీసర్ గన్ నీ చేతిలో వుంది. అండ్ యూ హ్యావ్ ఏ క్లీన్ షాట్. ఏం చేస్తారు’’ అని విజయ్ వాయిస్ ఓవర్ తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం టెర్రిఫిక్ అండ్ వైల్డ్ గా సాగింది.

# తగ్గేదే లే... అంటున్న తమన్న



మిల్కీబ్యూటీ తమన్నా కెరీర్ ఆరంభించి దాదాపుగా రెండు దశాబ్దాలు అవుతోంది. అయినా కూడా ఇప్పటికి ఏదో ఒక ప్రాజెక్ట్ తో బిజీగానే ఉంటోంది. సినిమాలు.. సిరీస్ లు.. ఐటెం సాంగ్స్.. చివరికి వీడియో ఆల్బం ల్లో కూడా తమన్నా కనిపిస్తూ తన అభిమానులకు కన్నుల విందు చేస్తుంది. స్కిన్ షో విషయం లో మిల్కీ బ్యూటీ అస్సలు తగ్గడం లేదు. తాజాగా మరోసారి తగ్గేదే లే అన్నట్లుగా తన అందాల ఆరబోత చేసింది. జైలర్ సినిమా తో పాటు ఇటీవల లస్ట్ స్టోరీస్ 2 లో కూడా మిల్కీ బ్యూటీ తమన్నా సంచలన అందాలను షో చేసింది. ఆ అందాల ఆరబోతకు ఫ్యాన్స్ తో పాటు అంతా కూడా షాక్ అయ్యారు. వయసు పెరుగుతున్నా కొద్ది మిల్కీ బ్యూటీ అందం పెరుగుతుందనే టాక్ వచ్చింది. తాజాగా బికినీతో మిల్కీ బ్యూటీ సర్ ప్రైజ్ చేసింది. ఒక ప్రముఖ బ్రాండ్ ప్రమోషన్ కోసం తమన్నా బికినీ ధరించింది. అందుకు సంబంధించిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సినిమాల్లో గతంలో పలు సార్లు బికినీతో సర్ ప్రైజ్ చేసిన మిల్కీ బ్యూటీ తమన్నా మరోసారి బికినీ అందాలతో కన్నుల విందు చేసింది. టూ పీస్ బికినీ లో మిల్కీ బ్యూటీ ఇంకా కూడా తన అందం ఏమాత్రం తగ్గలేదు.. నేను యంగ్ హీరోలకు జోడీగా సినిమాలు చేయగల సత్తా ఉన్న నటిని అన్నట్లుగా ధీమాతో చెప్పకనే చెప్పింది. మొత్తానికి మిల్కీ బ్యూటీ బికినీ షో తో మరో అయిదు పది సంవత్సరాల పాటు ఇండస్ట్రీలో కొనసాగే అవకాశాలు ఉన్నాయి అన్నట్టుగా నెటిజన్స్ మాట్లాడుకుంటున్నారు.

# పూజా కాలికి గాయాలు



టాలీవుడ్ హీరోయిన్ పూజా హెగ్డే సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫొటోలు ఆమె ఫ్యాన్స్ ను ఆందోళనకు గురి చేస్తున్నాయి. తన కాళ్లకు తగిలిన గాయాలను ఆమె సోషల్ మీడియాలో పంచుకుంది. ఆమె చర్మం ఎర్రగా కందిపోయినట్టుగా గాయాలు ఉన్నాయి. ఈ ఫొటోలకు యుద్ధపు గాయాలు అని ఆమె క్యాప్షన్ పెట్టింది. బాక్సింగ్ అని కూడా జోడించింది. వ్యాయామంలో భాగంగా బాక్సింగ్ చేస్తుండగా గాయాలయ్యాయా? లేక ఏదైనా షూటింగ్ లో గాయపడిందా? అనే వివరాలను ఆమె వెల్లడించలేదు. మరోవైపు మోకాలి నొప్పితో బాధపడుతున్న పూజా హెగ్డే సర్జరీ చేయించుకుందనే వార్తలు ఇటీవల వైరల్ అయ్యాయి. గతంలో కాలికి కట్టుతో పూజా కనిపించింది. సినిమాల విషయానికి వస్తే వరుస హిట్లతో ఒక వెలుగు వెలిగిన పూజాకు... ప్రస్తుతం బ్యాడ్ టైమ్ నడుస్తున్నట్టుంది. కొత్తగా ఆఫర్స్ రాకపోగా... ఉన్న ఆఫర్స్ కూడా చేజారుతున్నాయి. మహేశ్ బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్లో తెరకెక్కుతున్న ‘గుంటూరు కారం’ సినిమాలో ఆమె క్యారెక్టర్ ను తగ్గించి, ఆమెను సెకండ్ హీరోయిన్ స్థాయికి తగ్గించేశారట. దీంతో, తాను తీసుకున్న అడ్వాన్స్ ను తిరిగి ఇచ్చేసి, ఆ సినిమాకు పూజా గుడ్ బై చెప్పేసింది. ‘జనగణమన’ అనే పాన్ ఇండియా ప్రాజెక్ట్ కూడా ఆమె చేజారింది. విజయ్ దేవరకొండ, పూరి జగన్నాథ్ ల కాంబినేషన్లో తెరకెక్కాల్సిన చిత్రం నిర్మాతలు తప్పుకోవడంతో నిలిచిపోయింది.

# 'హాయ్ నాన్నా' సెకండ్ సింగిల్ గాజుబొమ్మ



నేచురల్ స్టార్ నాని, బ్యూటీఫుల్ మృణాల్ ఠాకూర్ తొలిసారి జంటగా నటిస్తున్న పాన్ ఇండియా ఎంటర్ టైనర్ 'హాయ్ నాన్నా'. హాయ్ నాన్నా సాధారణ ప్రేమకథ కాదు, ఈ చిత్రం తండ్రీకూతుళ్ల అందమైన, భావోద్వేగ ప్రయాణాన్ని ప్రజెంట్ చేస్తుంది. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై మోహన్ చెరుకూరి (సివిఎం), డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల గ్రాండ్‌గా నిర్మిస్తున్న ఈ చిత్రంతో శౌర్యువ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. బేబీ కియారా ఖన్నా నాని కూతురిగా నటించింది. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా, మేకర్స్ చిత్రం సెకండ్ సింగిల్‌గాజు బొమ్మ పాటని విడుదల చేసారు. సూపర్ స్టార్ మహేష్ బాబు ఈ పాటను లాంచ్ చేశారు. ''నన్ను కదిలించినట్లే ప్రతి తండ్రిని హత్తుకునే పాటిది. #గాజుబొమ్మ! టీమ్‌కి శుభాకాంక్షలు!! #హాయ్‌నాన్నా" అని మహేష్ బాబు పేర్కొన్నారు. గాజు బొమ్మ ఒక తండ్రి, కూతురు పంచుకునే అందమైన ప్రేమను ఎస్టాబ్లిష్ చేసింది. ఈ పాట తన కూతురికి పంచిన ప్రేమతో పాటు సింగిల్ పేరెంట్‌గా ఉండటంలో అతని భావోద్వేగ అనుబంధం ప్రజెంట్ చేస్తోంది.

# 'మ్యాడ్'కి బ్రహ్మరథం పడుతున్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు

ప్రముఖ నిర్మాత సూర్యదేవర రాధాకృష్ణ (చినబాబు) కుమార్తె హారిక సూర్యదేవర నిర్మాతగా పరిచయమైన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'మ్యాడ్'. సూర్యదేవర నాగ వంశీ సమర్పించిన ఈ సినిమాకి ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌పై సాయి సౌజన్య సహ నిర్మాతగా వ్యవహరించారు. ఈ చిత్రంతో కళ్యాణ్ శంకర్ దర్శకుడిగా పరిచయయ్యారు. ఈ వినోదాత్మక చిత్రంలో సంగీత్ శోభన్, నార్నె నితిన్, రామ్ నితిన్, శ్రీ గౌరీ ప్రియా రెడ్డి, అనంతిక సనీల్‌కుమార్, గోపికా ఉద్యాన్ ప్రధాన పాత్రలు పోషించారు. ఈ సినిమా నేడు (అక్టోబర్ 6న) ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మొదటి షో నుంచే పాజిటివ్ టాక్ తెచ్చుకున్న ఈ మూవీ.. షో షోకి వసూళ్ళను పెంచుకుంటోంది. ఈ నేపథ్యంలో తాజాగా సక్సెస్ ప్రెస్ మీట్



నిర్వహించిన చిత్ర బృందం ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపింది. ఈ సందర్భంగా నిర్మాత నాగవంశీ మాట్లాడుతూ.. "అందరూ కొత్త వాళ్ళు కలిసి చేసిన ప్రయత్నమిది. సినిమా బాగుంది, ఆడియన్స్ కి నచ్చుతుందని నమ్మకంతో.. ఈ సినిమాకి అంత కాన్ఫిడెంట్ గా ప్రమోట్ చేశాము. కొత్త వాళ్ళు నటించిన ఈ సినిమాకి ఇంత మంచి ఓపెనింగ్స్ రావడం సంతోషంగా ఉంది. ఇలాంటి సినిమాలు చేయడానికి మరింత ధైర్యం వచ్చింది. సినిమాకి పాజిటివ్ టాక్ రావడంతో రాబొయ్యే రోజుల్లో మరిన్ని వసూళ్లు రాబడుతుంది. మీడియా నుంచి కూడా ఈ సినిమాకి మంచి స్పందన లభించింది. మీడియా స్పందన పట్ల కూడా చాలా సంతోషంగా ఉన్నాం" అన్నారు. దర్శకుడు శ్రీకాంత్ మాట్లాడుతూ.. "ఇది నా మొదటి సినిమా. అందరం యంగ్ స్టర్స్ కలిసి చేశాం. వంశీ అన్న ఒక్కటే మాట చెప్పాడు.. గట్టిగా కొడుతున్నాం. ఆయన అన్నట్టుగానే జరిగింది. పాజిటివ్ టాక్ రావడంతో చాలా సంతోషంగా ఉంది" అన్నారు.

# 'బబుల్‌గమ్' ఫస్ట్ లుక్

ప్రైడ్ అఫ్ ఇండియన్ సినిమా ,డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న "బబుల్‌గమ్" ఫస్ట్ లుక్ ను ఈరోజు లాంచ్ చేశారు. 'నటుడిగా అరంగేట్రం చేసినందుకు రోషన్‌కు అభినందనలు. రోషన్ తనకంటూ ఓ ప్రత్యేక ముద్ర వేయాలి. రాజీవ్, సుమ గారు గర్వపడేలా చేయాలని కోరుకుంటున్నాను. అలాగే, బబుల్‌గమ్ టీమ్‌కి శుభాకాంక్షలు! ' అని ఈ సందర్భంగా ట్వీట్ చేశారు రాజమౌళి. ఎక్సయిటింగ్ జెన్జీ లవ్ స్టోరీ ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది, ప్రేక్షకులకు విజువల్ ట్రీట్ అవుతుందని హామీ ఇచ్చింది. "బబుల్‌గమ్" ఇద్దరు కొత్తవారిని వెండితెరకు పరిచయం చేస్తోంది. రోషన్ కనకాల, మానస చౌదరి, ఫస్ట్ లుక్‌లో తళుక్కున మెరుస్తూ, తమ చార్మ్ తో వీక్షకులని కట్టిపడేసారు. రోషన్ కనకాల గిరజాల జుట్టు, లేత గడ్డంతో పోస్టర్‌లో అందంగా కనిపిస్తున్నాడు. ట్రెండీ ఎటైర్ లో యంగ్ చాప్ నోటిలో బబుల్‌గమ్‌తో కనిపించారు.



Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.